


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# ఎమ్మెల్సీ ఎన్నికల్లో దారుణమైన అక్రమాలు



- ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా జరిగాయి.
- అధికార వైయస్ఆర్ సీపీ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించింది.
- గత ఎన్నికల్లో వైసీపీ చేసిన బోగస్ ఓట్ల నమోదు, ప్రత్యర్థి అభ్యర్థులను కిడ్నాప్ చేయడం, బూత్ క్యాప్చర్, రిగ్గింగ్ పై ఫిర్యాదులు చేశాం.
- తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్‌కి 2021 మార్చి 10 న జరిగిన ఎన్నికల్లో అధికార వైయస్ఆర్ సీపీ ఎన్నికల అధికారులతో కలిసి చేసిన అవకతవకలపై నాడే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.
- జెడ్పీ టీసీ, ఎంపిటిసి ఎన్నికల్లో గతం లో ఎప్పుడూ లేని విధంగా ఏకగ్రీవాలు అయ్యాయి.
- ఈ స్థాయి ఏకగ్రీవాలకు కారణం అధికార పార్టీ దౌర్జన్యాలు, బెదిరింపులు, అధికార దుర్వినియోగం అని నాటి స్టేట్ ఎలక్షన్ కమిషనర్ కేంద్రానికి లేఖ రాశారు.
- అనంతరం జరిగిన తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో, తిరుపతి టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున బోగస్ ఓట్ల నమోదు, సహా పలు చట్టవిరుద్ధమైన ఘటనలకు అధికార వైసీపీ నేతలు పాల్పడ్డారు.
- ప్రస్తుతం పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా తిరుపతి పట్టణంలో అధికార వైఎస్సార్‌సీపీ, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసులతో కుమ్మక్కై అనేక అక్రమాలకు పాల్పడింది.
- తిరుపతి పట్టణాన్ని కేస్ స్టడీగా తీసుకుని అధికార పార్టీ అక్రమాలను పరిశీలించాలని కోరుతున్నా.
- తిరుపతి పట్టభద్రుల ఎన్నికల్లో 9వ తరగతి విద్యార్హత కలిగిన విజయ అనే మహిళ పోలింగ్ బూత్ నెం. 223 లో పట్టభద్రుల ఎన్నికల్లో బోగస్ ఓటు వేశారు
- తిరుపతి సంజయ్‌గాంధీ కాలనీలో డిగ్రీ విద్యార్హత లేని పలువురు ఆటోడ్రైవర్లు బోగస్ ఓట్లతో పట్టుబడగా పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు.
- మీడియా ఇంటర్వ్యూలో తాము పట్టభద్రులు కాదని...తమను వేరే వారు పంపితే ఓటు వేయడానికి వచ్చామని స్వయంగా ఓటర్లే చెప్పారు.
- ఎన్నికల అధికారులు సరైన ధృవీకరణ లేకుండానే బోగస్/నకిలీ ఓటర్లను నమోదు చేశారు.
- తిరుపతిలో ఏఈఆర్‌ఓలు, ఈఆర్‌ఓలు, గెజిటెడ్ అధికారులు వైఎస్సార్‌సీపీ పార్టీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి,వైసీపీ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థితో కలిసి నకిలీ సర్టిఫికెట్లతో బోగస్ ఓట్లు సృష్టించారు.
- వైసిపి కార్యాలయం చిరునామాతో 21 బోగస్ ఓట్లు, ఖాళీ ప్రాంతం చిరునామాతో దాదాపు 30 బోగస్ ఓట్లు నమోదయ్యాయి.

## కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు లేఖ

- డోర్ నెం. 14-6-406 అడ్రస్ లో చికెన్ దుకాణం ఉంటే ఆ అడ్రస్ తో 16 ఓట్లు నమోదయ్యాయి.
- ఒక్క తిరుపతి పట్టణంలోనే 7 వేలకు పైగా బోగస్ ఓట్లు నమోదయ్యాయి. దీనిపై తిరుపతి ఎన్నికల అధికారి వెంకటరమణా రెడ్డి ఫిర్యాదులు ఇచ్చాం.
- మా అభ్యంతరాలు ఉన్నప్పటికీ బోగస్ ఓటర్లు తమ ఓట్లను వినియోగించుకున్నారు.
- తిరుపతి పట్టణంలో విస్తృతంగా అవకతవకలు జరిగినప్పటికీ జిల్లా ఎన్నికల అధికారి వెంకటరమణారెడ్డి 229, 233 రెండు పోలింగ్ స్టేషన్లలో మాత్రమే రీపోలింగ్ ప్రకటించారు.
- పలు ప్రాంతాల్లో మా పోలింగ్ ఏజెంట్లను బలవంతంగా బయటకు పంపి, చట్టవిరుద్ధంగా నిర్బంధించారు.
- వైసీపీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, ఆయన అనుచరులు అక్రమంగా పోలింగ్ బూత్‌ల్లోకి ప్రవేశించారు.
- దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన మా పార్టీ నేత మబ్బు దేవనారాయణరెడ్డి ని అరెస్ట్ చేశారు.
- బోగస్ ఓట్లపై అభ్యంతరాలు తెలిపిన టీడీపీ నేత నర్సింహ యాదవ్, అతని అనుచరులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు.
- పోలింగ్ పూర్తయ్యే వరకు వారిని అక్రమంగా పోలీసు కస్టడీలో ఉంచారు.
- ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ ఏజెంట్ పులిగోరు మురళి ని అక్రమంగా అరెస్టు చేసి పోలింగ్ పూర్తి అయ్యేవరకు పోలీసు కస్టడీలో ఉంచారు.ఇది పూర్తిగా చట్ట విరుద్ధమైన చర్య
- పోటీ చేసే అభ్యర్థులకు భద్రత కల్పించలేదు. దీంతో వైసిపి గూండాలు మా అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను బెదిరించారు
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్.వి. సుబ్రమణ్యం సైతం ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని సీఈవో ఆంధ్రప్రదేశ్‌కి, భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు.
- ఆయన చెప్పినట్లుగానే పోలింగ్ రోజున సంబంధిత ఎన్నికల అధికారులు, పోలీసులు మూగ ప్రేక్షకుల్లా వ్యవహరించారు.
- ఇలాంటి అవకతవకలకు నాడు కోరినరీతిలో ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుని ఉంటే, నేడు పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగే ఎన్నికల్లో ఇంత అక్రమాలు జరిగేవి కావు.
- ఏఈఆర్‌ఓల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.
- తిరుపతిలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన తిరుపతి ఎమ్మెల్యేపై అనర్హత వేటు వేయాలి.
- ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన తిరుపతిలో వైసీపీ నేతలు తమ అక్రమాలతో, హింసతో శాంతియుత వాతావరణాన్ని నాశనం చేశారు.
- ఈ నేపథ్యంలో 2024లో తిరుపతి పట్టణంలో జరిగే సార్వత్రిక ఎన్నికల నిర్వహణ తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
- ఎన్నికల విధుల నుంచి ఉపాధ్యాయులను తప్పించి వేరే వారితో వారితో ప్రయత్నాలు చేస్తోంది.
- ఇప్పటి వరకు ఎన్నికల్లో జరిగిన ఈ అక్రమాలను, ఘటనలను తీవ్రమైన అంశాలుగా పరిగణించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
- లేకుంటే ఇది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుంది.

మీ

**నారా చంద్రబాబు నాయుడు**




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

పట్టభద్రులు ఓటు వేయాల్సిన ఎన్నికలలో అనర్హులతో, నిరక్షరాస్యులతో బోగస్ ఓట్లు వేయిస్తున్నారు. రాజకీయ పక్షాల ఫిర్యాదులను ఎన్నికల అధికారులు సీరియస్‌గా తీసుకోవాలి. తిరుపతిలో బోగస్ ఓట్లపై అభ్యంతరాలు తెలిపిన టిడిపి నేతలను అరెస్ట్ చేయటం దారుణం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# జస్టిస్ ఫర్ వివేకా

## - సంచలనం సృష్టిస్తున్న చంద్రబాబు ట్వీట్

వివేకా హత్య జరిగి నాలుగేళ్ళు అయిన సందర్భంగా జస్టిస్ ఫర్ వివేకా అంటూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ దేశవ్యాప్తంగా ట్రెండింగ్ అయింది. వివేకా హత్యజగనాసుర రక్త చరిత్ర అని పులివెందుల పూల అంగళ్ళ నుంచి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ తెలుసు అని చంద్రబాబు పేర్కొన్నారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో రాష్ట్రంలో ఒక్క పనీ చేయలేక పోయారు. చివరకు సొంత బాబాయి హత్య కేసులో నిజమైన నిందితులను శిక్షించడంతో సహా అని ఆయన చెప్పారు. వివేకా హత్య ఆ ఇంత జరిగిన కుట్రే అని ఆరోయించారు. తండ్రి శవం పక్కన ఉండగానే పదవి కోసం సంతకాలు సేకరించిన వ్యక్తి, బాబాయి హత్యతో రాజకీయ లబ్ధి పొందిన వ్యక్తి, ఆడబిడ్డకు న్యాయం చేస్తాడా? అని చంద్రబాబు ప్రశ్నించారు. వివేకా హత్య పరిణామాల గూర్చి టిడిపి అధినేత తన ట్వీట్‌లో వివరించారు.

# దళారీ వ్యవస్థను నిర్మూలిస్తాం

## - నారా లోకేష్ హామీ



- జగన్ రైతు ద్రోహి
- హంద్రీనీవా, గాలేరు నగరి ఎందుకు పూర్తి చేయటం లేదు
- మోటార్లకు మీటర్లతో రైతుల మెడకు ఉరితాళ్ళు
- రైతు అప్పుల్లో ఏపీ మొదటి స్థానం
- 2024లో సిఎం పదవి ఒక ముళ్ళ కిరీటమే

టిడిపి అధికారంలోకి వచ్చాక దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. చంద్రబాబు ఒక రైతు బిడ్డ. మా తాత బెల్లం తయారు చేసి డబ్బులు సంపాదిస్తే, ఆ సంపాదనతో నా తండ్రి చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నారని లోకేష్ చెప్పారు. రైతు కష్టం తెలిసిన వ్యక్తిగా చంద్రబాబు పాలన సాగిస్తారని తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం తంబళ్ళపల్లె నియోజకవర్గం బుచ్చిరెడ్డి పల్లి క్రాస్ వద్ద రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతు రాజ్యాన్ని తెస్తానన్న జగన్ రెడ్డి రైతులేని రాజ్యం చేస్తున్నాడని ఆరోపించారు. రైతు ఆత్మహత్యలలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో వుందన్నారు. రూ.3,500 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కలిస్తామని చెప్పిన జాన్ వారిని నడిరోడ్డున పడేసి రైతుద్రోహిగా మిగిలిపోయారన్నారు. కేంద్రం అప్పర్ తుంగభద్రా ప్రాజెక్ట్ కడుతున్నా 31 మంది ఎంపిలను పెట్టుకున్న జగన్ నోరెత్తటం లేదని చెప్పారు. హంద్రీనీవాను టిడిపి హయాంలో 90 శాతం పూర్తి చేస్తే మిగిలిన 10 శాతం

11లో



# పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం ప్రవేశపెడతాం

## - నారా లోకేష్ వెల్లడి

- విద్యాదీవెన, వసతి దీవెన తొలగింపు
- ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు
- ఉర్దూ టీచర్ పోస్టుల భర్తీ
- పెద్దిరెడ్డి కారణంగానే తంబళ్ళపల్లెలో పేదరికం
- మైనారిటీ ప్రతినిధులతో లోకేష్ సమావేశం

టిడిపి అధికారంలోకి రాగానే విద్యా దీవెన, వసతి దీవెన తొలగించి పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం ప్రవేశపెడతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. జగన్ తెచ్చిన విధానం కారణంగా పేద విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతున్నదని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా తంబళ్ళపల్లి నియోజకవర్గం బుచ్చిరెడ్డి పల్లి క్రాస్ వద్ద బుధవారం లోకేష్ ముస్లింలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆ నియోజకవర్గంలో తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై లోకేష్ స్పందిస్తూ తంబళ్ళపల్లె లో తాలిబాన్ తరహా పాలన నడుస్తున్నదని చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు, వక్ఫ్ బోర్డుకు జుడిషియల్ అధికారాలు కల్పించనున్నట్టు తెలిపారు. మైనారిటీలలో పేదరికం లేకుండా చేయుటమే టీడీపి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దేశంలో మొదటిసారిగా

11లో



అసలు పెద్దల సభే వద్దన్నాం!
కానీ ఎన్ని దురాగతాలు చేసామో చూడు తప్పాదియ్యా!

# ఏపిలో యధేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన



## గన్నవరం ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘానికి పట్టాభి ఫిర్యాదు

గన్నవరంలో పోలీసుల చట్ట విరుద్ధ చర్యలపై టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం న్యూఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసిపి మూకలు దాడి చేయడమే కాకుండా తనను అక్రమంగా అరెస్ట్ చేసి తీవ్ర మానసిక, భౌతిక క్షోభకు గురిచేశారని సంఘం సభ్యుడు రాజీవ్‌జైన్‌కు అందజేసిన ఫిర్యాదులో పట్టాభి ఆరోపించారు.

వివరాలు 10లో

# తంబళ్లపల్లి నియోజకవర్గం విజయవంతంగా సాగుతున్న యువగళం

**బి.కొత్తకోటలో పోలీసుల అడ్డంకులు సృష్టించినా అపూర్వ స్వాగతం**

**దారిపొడవునా లోకేష్‌ను కలిసిన వృద్ధులు, మహిళలు, యువకులు**

**యువనేత పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మాజీ జడ్జి రామకృష్ణ**



తంబళ్లపల్లి నియోజకవర్గంలో స్థానిక ప్రజల ఆశీస్సులతో యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా ముందుకు సాగుతోంది. గుట్టపాలెం విడిది కేంద్రంలో ఉదయం సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో అభిమానులతో ఫోటోలు దిగిన లోకేష్ 43వరోజు (బుధవారం) పాదయాత్ర ప్రారంభించారు. దారిపొడవునా జనం యువనేతకు నీరాజనాలు పలికారు. గట్టు గ్రామంలో యువనేతను గజమాలతో సత్కరించారు. కొండకిందపల్లిలో స్థానికులు యువనేతను కలిసి



సంఘీభావం తెలిపింది. యువగళం పాదయాత్ర బి.కొత్తకోట పట్టణంలో సాగుతున్న సమయంలో పోలీసులు మెయిన్ రోడ్డు లో దుకాణాలను మూయించారు. పోలీసుల ఆంక్షలను లెక్కచేయని ప్రజలు బి.కొత్తకోటలో ఘనస్వాగతం పలికారు. భవనాలపై నిలబడి యువనేతకు చేతులు ఊపుతూ సంఘీభావం తెలిపారు. పెద్దిరెడ్డి కుటుంబ సభ్యుల అవినీతి, అక్రమాల పై సుదీర్ఘంగా పోరాడుతున్న మాజీ జడ్జ్ రామకృష్ణ లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. లోకేష్ ని చూసేందుకు బి.కొత్తకోట ప్రజలు భారీగా ప్రజలు రోడ్లపైకి వచ్చారు. యువనేత మహిళలు, యువత, వృద్ధులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కరెంట్ బిల్లులు ఎక్కువొచ్చిందని పెన్షన్లు కట్ చేశారంటూ పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తంచేశారు. చెత్త పన్ను కూడా పెన్షన్ లో మినహాయించుకుంటున్నారని వాపోయారు. పేద వాళ్ళు ఇంట్లో ఫ్యాన్ కూడా వేసుకోకూడదా? ఒక్క నెల బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్లు. సంక్షేమ కార్యక్రమాలు కట్ చెయ్యడం దారుణమని లోకేష్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. జగన్ కుడి చేత్తో పది రూపాయిలు ఇచ్చి ఎడమ చేత్తో వంద రూపాయిలు కొట్టేస్తాడు. పెన్షన్ డబ్బు లో చెత్త పన్ను మినహాయించుకోవడం ఒక జగన్ ప్రభుత్వానికే చెల్లింది. చెత్త పై పన్నేసిన ప్రభుత్వం చెత్త ప్రభుత్వం కాకపోతే ఏమవుతుందంటూ ఆగ్రహం







వ్యక్తంచేశారు. ఇటువంటి కారణాలతో తొలగించిన పెన్షన్లను టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. పాదయాత్ర దారిలో యువనేతను బి.కొత్తకోటలోని యువకులు కలిసి తమ సాదకబాధలు చెప్పుకున్నారు. ఉపాధి అవకాశాలు లేక బెంగుళూరు వలస వెళ్లి ఉద్యోగాలు, పనులు చేసుకుంటున్నామని, అధికారంలోకి వచ్చాక స్థానికంగా ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా యువనేత స్పందిస్తూ... టీడీపీ గెలిచిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ విడుదల చేస్తాం, ప్రైవేట్



కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగాలు స్థానికంగా కల్పిస్తాం. స్వయం ఉపాధి కోసం ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు అందజేస్తామని చెప్పారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, టీడీపీ వచ్చాక రేట్లు తగ్గించాలని మహిళలు కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక ప్రణాళిక తీసుకొచ్చి పన్నులు, నిత్యవసర సరుకుల ధరలు తగ్గిస్తాం. రేట్ల పెరుగుదలకు ముఖ్య కారణం అయిన పెట్రోల్, డీజిల్ పై పన్ను తగ్గిస్తామని చెప్పారు. బుచ్చిరెడ్డిపల్లి క్రాస్ వద్ద మధ్యాహ్నం భోజన విరామ స్థలంలో ముస్లింలు, టమోటా రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఏడాది ఓపికపట్టాలని, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అందరి కష్టాలు తీరుస్తామని యువనేత భరోసా ఇచ్చారు.

**భారీగా చేరికలు**

తంబళ్లపల్లి నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా యువనేత నారా లోకేష్ సమక్షంలో భారీఎత్తున ఇతర పార్టీల నేతలు టిడిపిలో చేరారు. ఇటీవల టిడిపి లో చేరిన మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో 300 కు పైగా మైనారిటీలు బుధవారం టిడిపిలో చేరారు. పసుపు కండువా కప్పి లోకేష్ వారిని టీడీపీలోకి ఆహ్వానించారు..ప్రతి నియోజకవర్గంలో ఇతర పార్టీల



మంది నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరుతున్నారు.

**గట్టు గ్రామంలో యువనేత లోకేష్‌ను కలిసిన దళితులు**

తంబళ్లపల్లి నియోజకవర్గం గట్టు గ్రామంలో దళితులు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో వెయ్యిమంది దళితులం జీవనం సాగిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి లోన్లు ఇచ్చేవారు. ఇప్పుడు వాటన్నింటినీ నిలిపివేశారు. ఇటీవల దళితులపై దాడులు అధికమయ్యాయి. మాపైనే ఎస్సీ.ఎస్టీ కేసులు బనాయిస్తూ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. దళితబిడ్డల కోసం గత ప్రభుత్వంలో విదేశీవిద్య, నిరుద్యోగ



భృతి వంటి పథకాలు అమలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటన్నింటినీ రద్దుచేసింది. వైసిపి ప్రభుత్వం వచ్చాక గతంలో అమలుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దుచేసింది. టిడిపి ప్రభుత్వం వచ్చాక గతంలో అమలుచేసిన పథకాలన్నింటినీ పునరుద్ధరించండి. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, వేధింపులు నివారించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టండి.

**యువనేత లోకేష్ స్పందిస్తూ....**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాక్షస ప్రభుత్వం రాజ్యమేలుతోంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీలపై దాడులు పెరిగాయి. కరోనా సమయంలో మాస్కు అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్ ను అన్యాయంగా హింసించి పొట్టనబెట్టుకున్నారు. తూర్పుగోదావరిలో వైసిపినేతల ఇసుక అక్రమాలను వరప్రసాద్ కు శిరో ముండనం చేశారు. చిత్తూరులో మద్యం మాఫియాని ప్రశ్నించిన ఓం ప్రతాప్ ని హతమార్చారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో దళితులకు రక్షణ లేదు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన 12వేల ఎకరాల దళితుల భూములను లాక్కొన్న దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి. దళితులకు చెందాల్సిన వేలకోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని అన్యాయం చేశారు. దళితుల అభివృద్ధి, సామాజిక న్యాయానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది. ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి స్వయం ఉపాధికి కృషిచేస్తాం. ఎస్సీ, ఎస్టీల కోసం గత ప్రభుత్వంలో అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.







ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

టీడీపీ ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో ప్రభుత్వం మాట్లాడే అవకాశమే ఇవ్వడంలేదు. 100 నిమిషాలు సభ జరిగితే, తూతూమంత్రంగా 4 నిమిషాలు ప్రతిపక్ష సభ్యులకు అవకాశం ఇస్తున్నారు.

– గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే



# ప్రశ్నించే గొంతుల్ని సస్పెన్షన్లతో అడ్డుకోలేరు

## టిడిపి ఎమ్మెల్యేలు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు

ప్రశ్నించే గొంతుల్ని సభనుంచి సస్పెండ్ చేయగలరు కానీ, సమాజం నుంచి ప్రజలనుంచి సస్పెండ్ చేయలేరని టిడిపి శాసనసభ్యులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు ఆరోపించారు. అసెంబ్లీ ప్రాంగణం బయట విలేకరులతో మాట్లాడుతూ సమాజం అంటే సువిశాల రాష్ట్రమనే వాస్తవాన్ని ప్రభుత్వం గమనించాలి. ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో సత్య దూరమైన అంశాలనే పేర్కొన్నది అని తాను ఇదివరకే చెప్పానని ఇప్పుడు అదేచెబుతున్నానని ఆయన అన్నారు. గవర్నర్ పై ఉన్న గౌరవంతో ప్రభుత్వం ఆయనకు రాసిచ్చిన తప్పుడు విషయాలకు నిరసనగా తాము నిన్నసభనుంచి వాకౌట్ చేశామని అంతేగానీ గవర్నర్ పై గౌరవం లేకకాదన్నారు. ఇప్పుడున్న గవర్నర్ సుప్రీంకోర్ట్ మాజీ న్యాయమూర్తి. ఆయనకు అన్నీ విషయాలు బాగాతెలుసు అని గవర్నర్ ప్రసంగాన్ని తప్పు పట్టామంటూ మాపై నిందలేస్తూ నీతులు చెబుతున్నవారు, ఒక్కసారి చరిత్రలో వెనక్కువెళితే ఇంతకుముందు ఏంచేశారో తెలుస్తుంది? అసెంబ్లీ స్పీకర్‌గా ప్రతిభా భారతి ఉన్నప్పుడు మీరు ఎలా వ్యవహరించారో ఒక్కసారి రికార్డులు చూసుకోండని అన్నారు. గవర్నర్ రంగరాజన్ ముఖంపైకి కాగితాలు విసిరినవారు మాకు నీతిసూత్రాలు చెబుతున్నారు. ప్రభుత్వం నిన్న అసెంబ్లీలో గవర్నర్ తో అసత్యాలే చెప్పించింది. దిశాయాక్ట్ బిల్లు గురించి బుగ్గనతో పాఠాలు చెప్పించుకునే దుస్థితి టీడీపీ ఎమ్మెల్యేలకు లేదు. దిశాచట్టంతో ముగ్గురికి ఉరిశిక్ష వేశారన్న మీ కేబినెట్ మంత్రి వ్యాఖ్యలపై బుర్రకథల బుగ్గన ఏంచెబుతాడు? లేని దిశాచట్టాన్ని ఉందని ఎన్నాళ్లు భ్రమింపచేస్తారు. రాజ్యసభలో దిశాచట్టం తిరస్కరించబడింది నిజంకాదా? బిల్లుకి, యాక్ట్ కి తేడా బుగ్గనకుతెలియదు.గవర్నర్లను చట్టసభల్లో దూషించి, వారిముఖాలపై కాగితాలు విసిరేసి, వారిని అప్పులకోసం తాకట్టుపెట్టిన మీరు గవర్నర్ వ్యవస్థను గౌరవిస్తారా? మీరుబెదిరిస్తే భయ పడాలా.. ప్రివిలేజ్ కమిటీలతో ఏంచేస్తారు? ఈ గొంతుఎప్పటికీ ప్రజలపక్షాన ప్రశ్నిస్తూనే ఉంటుంది. గవర్నర్ ను సభలో వెయిట్ చేయించారు అని చెప్పాను. గవర్నర్ సభలకు వచ్చినప్పుడు ఎలా ఆయన్ని రిసీవ్ చేసుకోవాలో, ఆయన్ని ఎలా గౌరవించాలో మీకుతెలియదనే అంటాను. గవర్నర్ రెండునిమిషాలు అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో కూర్చుంటారని, ఆయన కార్యాలయం నుంచే విజ్ఞప్తి వచ్చినట్టు నేడు సభలో చెబుతున్నారు. అది నిన్ననే ఎందుకు చెప్పలేదు? మేం రూల్ బుక్ లోని అంశాలు ప్రస్తావించాక, కల్పించి మాట్లాడుతున్నారా? గవర్నర్ కార్యాలయం నుంచి ఆయనకు ఏదైనా సందేశంవస్తే, దాన్నిసభలో చదివి వినిపించాలనే నిబంధన ఉంది. అది మీకు తెలిస్తే మీరు ఎందుకు ఆపనిచేయలేదు? గతగవర్నర్ ను అప్పులకోసం తాకట్టుపెట్టింది మీరుకాదా? రాష్ట్రప్రభుత్వం చేసిన అప్పులకు, గవర్నర్ వ్యక్తిగతహెూదాను భంగపరుస్తూ ఆయనతో సంతకాలు పెట్టించింది మీరుకాదా? గవర్నర్ వ్యవస్థను కాపాడే ప్రయత్నంచేసింది మీరా..మేమా? గవర్నర్ విషయంసహా అనేకఅంశాలు తాము ప్రస్తావి స్తామన్నభయంతోనే సభలో మాకుఇవ్వకుండా, మమ్మల్ని బలవంతంగా బయటకు పంపా రు. ప్రివిలేజ్ కమిటీవేస్తామని బెదిరిస్తే, మేంభయపడాలా? మీరు ఉరితీస్తారా...లేక చంపే స్తారా? మీమాటలు, కేసులకు భయపడతామనుకుంటున్నారా? మీరు ఒకటికాదు.. వంద చేసినా ఈ గొంతు, ప్రజలకోసం ఎప్పటికీ మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాయని గుర్తుంచుకోండి. తెలుగుదేశంపార్టీఎమ్మెల్యేలు అందరూ ఇదేపంథాను అనుసరిస్తారు. తుంగభద్రపై అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మిస్తున్న కర్ణాటకప్రభుత్వాన్ని, శ్రీశైలంపై అక్రమప్రాజెక్ట్ లు కడుతున్న తెలంగాణప్రభుత్వాన్ని జగన్ ఎందుకు నిలదీయడంలేదు? రాయలసీమఎడారి అవుతున్నా జగన్ చోద్యంచూస్తున్నాడు. ఈఅంశాలు తాను సభలో ప్రస్తావిస్తానన్నభయంతోనే సస్పెండ్ చేశారు. అప్పర్ భద్రపై కర్ణాటకప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్ట్, తెలంగాణప్రభుత్వం శ్రీశైలం ఎగువన నిర్మిస్తున్న అక్రమప్రాజెక్ట్ లపై ప్రభుత్వం ఎందుకు ఆయారాష్ట్రాలను ప్రశ్నించదు? రాయలసీమ ఎడారి అవుతున్నా..అక్కడిప్రజలకు చివరకు గుక్కెడుతాగునీరుకూడా దొరకని దుస్థితి రాబోతున్నా ముఖ్యమంత్రిలో చలనంలేదు. తెలంగాణ ప్రభుత్వంపై ఎన్జీటీలో కేసువేశారు. దానిపై స్టే ఇచ్చారు. స్టే ఉండగాకూడా ఆప్రభుత్వం ప్రాజెక్ట్ ల నిర్మాణాలు కొనసాగించింది. దానికి ప్రత్యక్షసాక్ష్యాలు నావద్ద ఉన్న వీడియోలే. నేనే స్వయంగా ప్రాజెక్ట్ లు నిర్మిస్తు న్నప్రాంతానికి వెళ్లి, అక్కడి దృశ్యాలను చిత్రీకరించాను. ( తనఫోన్ లోని వీడియోలను ప య్యావుల విలేకరులకు చూపించారు) యథేచ్ఛగా రాయలసీమను నాశనంచేసేలా ప్రాజెక్ట్ ల నిర్మాణం జరుగుతున్నా, పక్కరాష్ట్రాలు పరిమితికి మించిపనులు చేస్తున్నా మీరు స్పం దించరు. మీవైఫల్యాలను ఎత్తిచూపితే, మమ్మల్ని సభనుంచి బయటకుపంపుతారా? తెలం



గాణప్రభుత్వంతో రాష్ట్రప్రభుత్వానికి ఉన్న లోపాయికారీ ఒప్పందాలే అందుకు కారణం. ప్రాజెక్ట్ ల నిర్మాణంపై జగన్ ప్రభుత్వం పిటిషన్ దశలోనే తెలంగాణకు స్టేవచ్చేలా, సుప్రీంకోర్టులో అస మర్థులైన లాయర్లతో వాదనలు వినిపించింది. సీనియర్ అడ్వకేట్లను పెట్టకుండా, అడ్వకేట్ ఆన్ రికార్డ్ తో వాదనలు వినిపించారు. రాయలసీమను ఎడారిని చేసేలా తెలంగాణనిర్మిస్తు న్న అక్రమప్రాజెక్ట్ లను ఆపడానికి మీరు, మీప్రభుత్వం తీసుకున్నచర్యలు శూన్యం. గ్రీన్ ట్రి బ్యునల్ స్టే ఇచ్చినా ఎక్కడాపనులు ఆగలేదు. సంవత్సరంపాటు నిరాటంకంగా జరిగాయి. కర్ణాటక ప్రభుత్వం అప్పర్ భద్ర ప్రాజెక్ట్ కడితే, తుంగభద్రపై ఉన్న (హైలెవల్ కెనాల్) హెచ్.ఎల్.సీపై ఆధారపడిన సీమప్రజలకు అన్యాయమే జరుగుతుంది. హెచ్.ఎల్.సీ ద్వారా32టీఎంసీలు రావాల్సి ఉంటే, 20 సంవత్సరాలనుంచి సారాసగటున 26టీఎంసీలు మాత్రమే వస్తున్నాయి. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ పూర్తయితే, అనంతపురం, కర్నూలు జిల్లాలు నామరూపాలు లేకుండా పోతాయి. ఇలాంటి అంశాలకు సమాధానంచెప్పే ధైర్యంలేకనే మ మ్మల్ని బయటకు పంపారు. ఏదోఒకనాడు ప్రజలకు మీరు సమాధానంచెప్పుకోక తప్పదు. నిజంగా మీకు దమ్ము, ధైర్యముంటే అసెంబ్లీలో తాములేవనెత్తే ప్రశ్నలకు సమాధానంచెప్పం డి. అంతేగానీ బలవంతపు సస్పెన్షన్లతో మమ్మల్ని ఆపలేరు. రాయలసీమకు సంబంధించిన ప్రధాన అంశాల్ని మరుగునపరిచేందుకే మంత్రులు గవర్నర్ ప్రసంగాన్ని ప్రస్తావనకు తెచ్చా రు. నేను మాట్లాడినదాన్ని ప్రభుత్వం వక్రీకరించి, గవర్నర్ వ్యవస్థను తప్పుపట్టినట్టు ప్రచా రంచేస్తున్నారు. సభలో కూర్చున్నాక మమ్మల్ని సస్పెండ్ చేశారు. నిజంగా అదికూడా ఒకరికార్డే. నిజానికి టీడీపీ సభ్యుల్ని సస్పెండ్ చేసింది నిన్నజరిగిన దానికి సంబంధించి కాదు. ఈరోజు సభలోజరిగిన పరిణామాల దృష్ట్యానే మమ్మల్ని సభనుంచి గెంటేశారు. నేను ఆవేదనతో స్పీక ర్ వద్దకు వెళ్లి ప్రశ్నించాను. కానీ రామానాయుడు కూర్చున్నచోటు నుంచి కదల్లేదు. మరి ఆయనను కూడా బయటకుపంపారు. మేం వెల్ లో ఉంటేనే, గొడవచేస్తేనే సస్పెండ్ చేయాలి. కానీ అంతా అయిపోయి కూర్చున్నాక, సభమొదలయ్యాక మూడుసార్లు మాట్లాడక సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి గుర్తుకువచ్చినట్టుంది.



అప్పుడుసస్పెండ్ చేశారు. సభ ఆగినప్పుడు సస్పెండ్ చేయడంకూడా ఒకరికార్డే. అసెంబ్లీ ప్రత్యక్షప్రసారం గమనిస్తే, మీకే వాస్తవాలు బోధపడతాయి. సభజరిగేటప్పుడు నన్ను ఎందుకు సస్పెండ్ చేశారో బుర్రకథల మంత్రే కొత్తగా మరోబుర్రకథ చెబుతాడేమో? వాస్తవాలు ప్రజలకు చెబుతున్న మీడియావ్యవస్థల్ని చూసి ప్రభుత్వం వెన్నులో వణుకు పుడుతోంది. వైసీపీప్రభుత్వం ఎన్నిదుష్ప్రచారాలు చేసినా, ఎన్నికుట్రలు పన్నినా, కొన్ని మీడియా వ్యవస్థలు, వాటిఅధిపతులకు ఉన్న క్రెడిబులిటీను దెబ్బతీయలేదు. ఈ ప్రభుత్వం తననుతాను కాపాడుకోవడానికి గవర్నర్ వ్యవస్థను కూడా బలితీసుకోవడానికి సిద్ధమైంది. పత్రికలు, మీడియా గురించికూడా సభలో పదేపదే ప్రస్తావించారు. వాస్తవాలు మాట్లాడే వ్యక్తులు, వ్యవస్థలను చూసి ప్రభుత్వం వెన్నులో వణుకుపుడుతోంది. ఆయా వ్యవస్థలు, వ్యక్తులపై మీరుఎన్ని అసత్యాలు ప్రచారంచేసినా, ఎన్నినిందలేసినా వారి క్రెడిబులిటీ తగ్గడం లేదు. ప్రజలువారిని విశ్వసిస్తున్నారు కాబట్టే, వారు రాసే వార్తలను కూడా నమ్ముతున్నా రు. మీరు వారిపై ఎన్నిఅసత్యాలు చెప్పినా, ఎన్ని దుష్ప్రచారాలుచేసినా, ఒక్కరుకూడా రోడ్డె క్కి వారివార్తలను ప్రశ్నించడంలేదని గుర్తుంచుకోండి. మోకాళ్లమీద నిలబెట్టాలా.. వైసీపీ శాసనసభ్యులు మోకాళ్లమీద నిలబెట్టాలి అంటుంటే, మీముఖ్యమంత్రేమో అదేవ్యక్తికి వంగి వంగి దండాలు పెడుతున్నాడు. (జగన్మోహన్ రెడ్డి ఒకపత్రికాధిపతికి వంగినమస్కరిస్తున్న చిత్రాన్ని పయ్యావుల విలేకరులకు చూపించారు). నిజంగా గవర్నర్ ఏదైనా ఇబ్బంది ఉండి స్పీకర్ ఛాంబర్లోకివెళ్తే, ఆ విషయం మాకుచెబితే, మేంసభలో ప్రస్తావించేవాళ్లం కాదుకదా! అదిచేయకుండా గవర్నర్ గురించి రెండున్నరగంటలపాటు సభలో చర్చజరిగేలా చేస్తారా? అలా చేయడంద్వారా ప్రభుత్వం మమ్మల్ని టార్గెట్ చేసిందా..లేక గవర్నర్ ను టార్గెట్ చేసిం దా? సుప్రీంకోర్ట్ నుంచి వచ్చిన ఆయనకు మీకుళ్లు రాజకీయాలు, కుట్రలు తెలియవు కదా! గవర్నర్ వ్యవస్థ బలంగాఉంటేనే ప్రజాస్వామ్యం మనగలుగుతుంది అని మేం బలంగా న మ్ముతున్నాం. కానీ వైసీపీప్రభుత్వం తనను తానుకాపాడుకోవడానికి ఆఖరికి గవర్నర్ వ్య వస్థను కూడా బలితీసుకునేందుకు సిద్ధమైంది."

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తిరుపతిలో పాదయాత్ర చేస్తున్న లోకేశ్‌ను జిల్లా విడిచిపెట్టి వెళ్లాలని ఆదేశించారు. అదే నిబంధన సుబ్బారెడ్డి విషయంలో ఎందుకు అమలుచేయలేదు.

- పల్లా శ్రీనివాసరావు,టీడీపీ నేత

# వైసిపితో అన్ని వర్గాలకు ఇబ్బందులే!

## మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మంగళవారం మహాలక్ష్మి చెర్వు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమ ంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా దొంగ ఓట్లు వేసేలా వైసీపీ వ్యవహరించింద న్నారు. గ్రాడ్యుయేట్ కాని వారిని కూడా గ్రాడ్యుయేట్సుగా నమోదు చేయించి దొంగ ఓట్లు వేయించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. నాయకులు పితాని మోహనరావు, గోపిశెట్టి రామకృష్ణ, కన్నిబోయిన వెంకటాచలం, పితాని గంగాధర్, గూడాల గోవింద్ పాల్గొన్నారు.

# పార్టీకి అంకితభావంతో కృషి చేసిన వ్యక్తి బచ్చుల అర్జునుడు

## తోట్లవల్లూరులో సంతాపసభ

కృష్ణా జిల్లా, పామర్రు నియోజకవర్గ, తోట్లవల్లూరు గ్రామంలో, తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శాసనమండలి సభ్యులు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ స్వర్గీయ బచ్చుల అర్జునుడు సంతాపసభ రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకటగురుమూర్తి ఆధ్వర్యంలో మండల టీడీపీ అధ్యక్షుడు వీరవ నేని శివరాం అధ్యక్షతన నిర్వహించారు. తొలుత బచ్చుల అర్జునుడు చిత్రపటానికి కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు, పామర్రు టిడిపి ఇన్‌చార్జ్ వర్ల కుమార్ రాజా, రాష్ట్రపార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొనకళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ బచ్చుల అర్జునుడు పార్టీకి అంకితభావంతో, క్రమశిక్షణతో పనిచేసిన వ్యక్తి అని, అర్జునుడితో నాకు మంచి సన్నిహిత్యం, స్నేహాభావం ఉందన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడు అర్జునుడు అని అన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా, జిల్లా పార్టీ అధ్యక్షులుగా, శాసనమండలి సభ్యులుగా, క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా, గన్నవరం టీడిపి ఇన్‌చార్జ్‌గా ఎనలేని సేవలు పార్టీకి అందించా రని అన్నారు. క్రమశిక్షణ సంఘం చైర్మన్ గా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పార్టీకి బాధ్యతగా పనిచేసిన వ్యక్తి అని, జగన్ రెడ్డి పరిపాలనలో గత నాలుగు సంవత్సరాల నుండి ప్రజా వ్యతిరేక



విధానాలపై, తనదైన శైలిలో ప్రభుత్వాన్ని ఎండ గడుతూ, ప్రజల మధ్యలోనే ఉంటూ, ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తి అని, అటువంటి నాయకుడు ఈరోజు మన మధ్యలో లేకపోవడం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ... బచ్చుల అర్జునుడు పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకుడని, అందుకే బచ్చుల అర్జునుడు మరణానికి చంద్రబాబు తీవ్ర కలత చెంది, పాడె మోసి, అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఆ కుటుంబానికి అండగా ఉండి, ధైర్యం చెప్పారని అన్నారు. బలహీన వర్గాల నాయకుడు అర్జునుడుని, జిల్లా అధ్యక్షునిగా పార్టీ నాయకు లను ఏకతాటిపై తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని, అటువంటి వ్యక్తి మరణం పార్టీకి తీరనిలోటని. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివోఏలకు మద్దతు తెలిపిన టిడిపి కార్యదర్శి



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు వెలుగు కార్యాలయం ఎదుట బుధవారం నాడు వివోఏలు రిలే దీక్ష నిర్వహించారు. కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ రిలే దీక్ష విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షురాలు ఆర్.భాను, మండల అధ్యక్షురాలు పి.సువర్ణ, జి.తార, ఎమ్.కిరణ్మయి ఆధ్వర్యంలో చేపట్టారు. వివోఏల న్యాయమైన డిమాండ్స్‌కు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు పూర్తి మద్దతు తెలిపారు.



దెందులూరు మండలం రామారావుగూడెం లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొవడం జరిగింది.



ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి శివారు లింగారావుగూడెం ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేయడం జరిగింది.

# ముగ్గురు దివ్యాంగులకు ట్రైసైకిల్స్ అందజేత



రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి 68వ పుట్టినరోజు సందర్భంగా ధవళేశ్వరం టిడిపి నాయకులు సావాడ శ్రీనువాసు రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు దివ్యాంగులకు బుధవారం ట్రై సైకిల్స్ అందించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే గోరంట్ల, శ్రీనువాసు రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచెట్టి శివప్రసాద్, పండురీ అప్పారావు, ఎర్రమోతు ధర్మరాజు, పినింటి ఏకబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజున విశాఖలో పనేమిటి?

## వై వి సుబ్బారెడ్డిపై ఎన్నికల సంఘం ఆగ్రహం

ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజున ప్రకాశం జిల్లాకు చెంది న వైసీపీ నేత, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి విశాఖలో ఉండడంతోపాటు గన్‌మెన్ ను వెంటబెట్టుకుని పోలింగ్ కేంద్రాల్లో హల్‌చల్ చేయడంపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలంటూ జిల్లా కలెక్టర్ ఎ. మల్లికార్జునను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష కుమార్ మీనా ఆదేశించినట్టు సమాచారం. ఈ మేరకు దీనిపై ప్రాథమి కంగా విచారణ జరిపి కలెక్టర్‌కు విశాఖ పోలీసు కమిషనర్ నివేదిక సమర్పించి నట్టు సమాచారం. మరోవైపు ఈ విచారణ నివేదికను బయట పెట్టాలని టీడీపీ డిమాండ్ చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తిరుపతిలో పాదయాత్ర చేస్తున్న లోకేశ్‌ను జిల్లా విడిచిపెట్టి వెళ్లాలని ఆదేశించారని, అదే నిబంధన సుబ్బారెడ్డి విషయంలో ఎందుకు అమలుచేయలేదని టీడీపీ నేత పల్లా శ్రీనివాసరావు ప్రశ్నించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



గన్నవరంలో జరిగిన అప్రజాస్వామిక దాడి, వాహనాల తగలబెట్టడం ధ్వంసం, పార్టీకి చెందిన అనేక మంది నాయకులను చట్ట విరుద్ధంగా అరెస్టు చేయడంపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశా.

- కొమ్మారెడ్డి పట్టాభి, జాతీయ అధికార ప్రతినిధి

## ఎన్టీఆర్ శతాబ్ది చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం



ఎన్టీఆర్ శత జయంతి వేడుకలలో భాగంగా పెమ్మసాని (పాత రామకృష్ణ) థియేటర్ లో జరిగిన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హిందూపురం ఎమ్మెల్యే ప్రముఖ సినీ హీరో నందమూరి బాలకృష్ణ పాల్గొని అవార్డులు ప్రధానం చేశారు. అలనాటి హీరోయిన్ స్వర్గీయ సావిత్రి కుమార్తె విజయ చాముండేశ్వరి, అలనాటి సీనియర్ సినీ నటులు స్వర్గీయ నాగిరెడ్డి కుమారులు డి.విశ్వనాథ రెడ్డిలకు అవార్డులు ప్రదానం చేశారు. ఎన్టీఆర్ అభిమాని ప్రసన్న ప్రదీప్. ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల కమిటీ సభ్యులను నందమూరి బాలకృష్ణ శాలువా కప్పి సన్మానించారు. ప్రతి రోజు ఉచితంగా ప్రదర్శించే సినిమాల్లో భాగంగా పాతాళ భైరవి చిత్రం ప్రదర్శించగా నందమూరి బాలకృష్ణ తిలకించారు.







## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేం ఖర్మ మన గురజాలకి ?

వైసీపీ ప్రభుత్వం వచ్చిన ఈ మూడున్నర సంవత్సరాల్లో వైసీపీ వాళ్ళు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి, ప్రజలకు వైసీపీ వారు చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను తెలియజెప్పి, ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలిచి వెన్ను తట్టి మేమున్నాం అంటూ గట్టి భరోసా ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తలపెట్టిన నూతన కార్యక్రమం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఈరోజు దాచేపల్లి మండలం సారంగపల్లి అగ్రహారం గ్రామంలో గురజాల మాజీ శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేం ఖర్మ మన గురజాలకి" అనే పేరిట ప్రోగ్రాంని భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది. యరపతినేని శ్రీనివాసరావు సారంగపల్లి అగ్రహారం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను, వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పనితీరును, వారి వైఫల్యాలను ప్రజలకు వివరించి, వారి వద్ద నుండి అభిప్రాయ సేకరణ చెయ్యడం జరిగింది. అలాగే "ఇదేం ఖర్మ మన గురజాలకి" అనే నినాదంతో గురజాల నియోజకవర్గంలో 9 మంది తెలుగుదేశం పార్టీ నాయకులను హత్య చెయ్యడం, అన్నెం పుణ్యం ఎరుగని 8 మంది చిన్నారులు వైసిపి వాళ్ళు చేసిన అక్రమ క్వారీ గంతల్లో పడి చనిపోవడం, వైసిపి వాళ్లు బీసీ,ఎస్సీ, ఎస్టీ, ఓసి, మైనారిటీలపై దాడులు చెయ్యడం, మహిళలపై అత్యాచారం చెయ్యడం,80



సంవత్సరాల వృద్ధ దంపతులపై "అటెంప్ట్ టు మర్డర్" కేసులు పెట్టడం, 9వ తరగతి విద్యార్థిపై అక్రమ కేసులు పెట్టడం, టిడిపి సానుభూతిపరుల ఆస్తులను ధ్వంసం చెయ్యడం, టిడిపి కార్యకర్త ఇంటికి నిప్పంటించి వారి కుటుంబాన్ని సజీవ దహనం చెయ్యాలని చూడటం, "అల్లాహ్ అల్లాహ్" అంటున్నా ముస్లిం సోదరుడ్ని నేషనల్ హైవేపై కొట్టడం, బ్యానర్లు చింపారనే నెపంతో ముక్కు పచ్చలారని చిన్నారులను రోజంతా పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వడ్డెర కార్మికులను యజమానులు చేస్తామని నమ్మబలికి పొట్టకూటి కోసం కూలి పనులు చేసుకుంటున్న వడ్డెర కార్మికులు కూలి డబ్బులు అడిగారని కత్తులతో విచక్షణారహితంగా పొడిచి కడుపులోని ప్రేగులను బయటకు లాగి పైశాచికంగా ప్రవర్తించడం, 40 మంది కాళ్ళు, చేతులు విరగొట్టి వారిని గ్రామంలో ఉండకుండా బయట గ్రామాల్లో ఉండేట్లు చేసి వారి పంట పొలాలను బీడులుగా ఉంచడం, గురజాల నియోజకవర్గంలో ఇలాంటి అనేక సమస్యల గురించి యరపతినేని గారు పాంప్లెట్ల రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



### 254వ రోజు కొనసాగుతోన్న అన్న క్యాంటీన్

జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో 254 రోజులు గా నిర్విరామంగా అన్నా క్యాంటీన్ కొనసాగుతోంది. ఈ రోజు అన్న క్యాంటీన్లో 642 మంది ఆహారం పంపిణీ చేశారు. పద్మనాభుని రమ్య హర్షిత పేరున వారి తండ్రి విశాఖ వాస్తవ్యులు పద్మనాభుని మధుసూదన్ రావు వితరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మేక వెంకటేశ్వర్లు ,మైనేని రాధాకృష్ణ , యలమంచిలి రాఘవ, గట్టిడి దుర్గప్రసాద్,కనురి కిషోర్ , రావూరి శ్రీను,పద్మనాభుని కుటుంబరావు, కొంకిమళ్ళ మల్లికార్జునరావు, తుమ్మల చైతన్య,కేలి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు.





గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ 29వ డివిజన్ అధ్యక్షులు షేక్ మాబు సుభాని ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్ రెడ్డి పాలనలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో పాల్గొని ఇంటి ఇంటికి తిరిగి ప్రజా సమాస్యల్ని అడిగి తెలుసుకొని తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చిన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) .

### పలు కుటుంబాలను పరామర్శించిన బ్రహ్మారెడ్డి

మాచర్ల మండల పరిధిలోని విజయపురిసౌత్, కొప్పునూరు, హస్నాబాద్ తండాలలోని పలు కుటుంబాలను మాచర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి బుధవారం పరామర్శించారు. విజయపురిసౌత్ లోని బాపిస్ట్ చర్చ్ ఫాస్టర్ దొండపాటి జోసెఫ్ కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కట్టారాజు కాలుకు ఫ్యాక్చర్ కావడంతో రాజు స్వగృహానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొప్పునూరు గ్రామంలోని జల్లెల శ్రీను కుమారుడు జల్లెల కొండలు చనిపోగా మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



జాబ్ క్యాలెండర్ తెచ్చి ఏటా ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన జగన్‌రెడ్డి హామీని నెరవేర్చలేదు. మళ్లీ నారాచంద్రబాబు నాయుడు సీఎం అయితే తప్ప నిరుద్యోగుల కల నెరవేరదు.

- నక్కా ఆనంద్‌బాబు, మాజీ ఎమ్మెల్యే

# దామచర్ల అధ్యక్షతన ఆత్మీయ సమావేశం





తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దామచర్ల జనార్దన్ అధ్యక్షతన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పనిచేసిన పోలింగ్ ఏజెంట్స్,క్లస్టర్, యూనిట్,బూతు ఏజెంట్లు మరియు ప్రచార సమన్వయ కమిటీ సభ్యులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్ట పడ్డ మీలాంటి నాయకులు టిడిపికు ఉన్నందుకు చాలా గర్వకారణం.మీ త్యాగాలు కు ఎప్పటికీ రుణపడి ఉంటాను. వైసిపి నాయకుల దాడిలో గాయపడ్డ టిడిపి కార్యకర్తల కోసం వ్యక్తిగతంగా మీ మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా నీకు అందుబాటులో ఉంటానని చెప్పడం జరిగినది.ఈరోజు మన కార్యకర్తల మీద దాడి చేసి మరలా మన కార్యకర్తల మీద కేసులు పెట్టడం చాలా బాధాకరం అని తెలిపారు. ఈ కార్య క్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## రాష్ట్రాన్ని డ్రగ్స్ మాఫియాగా మార్చిన వైసిపి



వైసీపీ అధికా రంలోకి వచ్చాక రాష్ట్రాన్ని డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా మార్చారని తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ఇందూరి పిచ్చిరెడ్డి అన్నారు. పల్లెనిద్ర కార్యక్రాన్ని మండలంలోని పసుపు గల్లులో టీడీపీ నాయకు లతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థులు, యువకులతో పిచ్చిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోగా డ్రగ్స్, గంజాయి, మద్యానికి బాని సలై విలువైన జీవితాలను బుగ్గిపాలు చేస్తు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవ కాశాలు కల్పిస్తే జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని గంజా యి హబ్‌గా మార్చి ప్రజల జీవితాలను చీకటి కూపంలోకి పడేశారన్నారు. జాబ్ క్యాలెండర్ తెచ్చి ఏటా ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన జగన్‌రెడ్డి హామీని నెరవేర్చలేద న్నారు. మళ్లీ చంద్ర బాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం గాడిలో పడుతుందని, నిరుద్యోగుల సమస్యలు, ప్రజల కష్టాలు తీరిపోతాయని అన్నారు. వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని, వచ్చే ఎన్నికల్లో ప్ర జలు విజ్ఞతతో ఓట్లు వేసి అరాచక పాలన సాగి స్తున్న అధికార పా ర్టీని గద్దెదింపాలని పిచ్చి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

టీడీపీ జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడు తూ ఎమ్మెల్సీ ఎన్నికలను వైసీపీ ఖూనీ చేసింద న్నారు. ఒంగోలులో వైసీపీ రౌడీలు దాడులకు తెగబడడం ప్రజలు గమనించా రన్నారు. ఇది వారి పతనానికి నాంది అన్నారు. రాబోయే ఎన్ని కల్లో టీడీపీ గెలు పును ఎవరూ ఆపలేర న్నారు. కార్య క్రమంలో శ్యామ్ ప్రసాదరెడ్డి, వెంకటేశ్వ రరెడ్డి, అంజిరెడ్డి, రామి రెడ్డి, సుబ్బా రెడ్డి, బ్రహ్మా రెడ్డి, వరగాని అబ్రహం, సురేష్, చెంచయ్య, కోట య్య, సుందరయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## పెరవలిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం పెరవలి గ్రామంలో బుధవారం జరుగుచున్న ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొని రచ్చ బండ కార్యక్రమం నిర్వయించిన నిడదవోలు తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు ఈ సంద ర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నమో దు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అతికాల రామ కృష్ణమ్మ ( శ్రీను), పెరవలి మాజీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి, బొడ్డు రామాంజ నేయులు, ఎంపీటీసీ సభ్యురాలు రాపాక ప్రమీల రాణి, క్లస్టర్ ఇన్ ఛార్జ్ వాకలపూడి వీర్రాజు, నల్లకుల వేంకటేశ్వర రావు , ఐటీడీపీ ఇన్ ఛార్జ్ అబ్బు శెట్టి సత్తిరాజు , మండల, గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## టిడిపితోనే మైనారిటీ వర్గాల అభివృద్ధి



మైనారిటీ వర్గాల అభివృద్ధి తెలుగుదేశంపార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ముస్లిం, మైనారిటీ వర్గాల నాయకులతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి వచ్చాక రాష్ట్రంలో ముస్లింలపై దా డులు పెరిగిపోయాయని ఉగ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు గూండాలుగా మారి ముస్లిం కుటుంబానికి చెందిన చిన్నారి మృతికి కారకుల య్యారని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే కనిగిరిలో ముస్లిం లకు అన్నివిధాలా తోట్పాడుపందిస్తామన్నారు. ముస్లిం, మైనారిటీ, పేద, బడు గు వర్గాలు పునరాలోచించాలని కోరారు. అనంతరం టీడీపీ ముస్లిం మైనా రిటీ నియోజకవర్గ అధ్యక్షుడిగా షేక్ షరీఫ్‌ను నియమించారు. సమావే శంలో ముస్లిం మైనారిటీ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు

రైతు సంక్షేమమే ధ్యేయ మంటూ మాటలు ఒలివేస్తున్న ప్రభుత్వం వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే నాధుడు లేక రైతులు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామంటూ గ్రామ గ్రామాన ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు నేడు రైతు దగా కేంద్రాలుగా మారాయింటు తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఆరోపించారు. బుధవారం మోపిదేవి మండలంలోని పెదప్రోలు గ్రామంలో రైతులు నూరుపూడి చేసిన ధాన్యం గత కొద్ది రోజులుగా కొనేనాధుడు లేక కల్లాల్లోనే ఆరబోసుకొని పడుతున్న ఇబ్బందులను టిడిపి నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రైతుల వద్దకు వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు నాలుగు రోజుల క్రితం ధాన్యం నూర్పుడి చేసి పెదప్రోలు రైతు భరోసా కేంద్రం వద్దకు తీసుకుని వెళ్ళగా ఇప్పటికే మిల్లర్లకు ఇచ్చిన టార్గెట్లు పూర్తికావడంతో కొనుగోలు ప్రభుత్వం నిలిపివేయడం జరిగిందని చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



"ఈనెల 17 తర్వాత నారా లోకేష్ పాదయాత్ర పుట్టపర్తి నియోజకవర్గంలోకి వస్తుంది. ఈ పాదయాత్రను విజయవంతం చేయాలి. – మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

## రాక్షస పాలనను సాగనంపుదాం: గౌరు వెంకటరెడ్డి



పట్టభద్రులు, ఉపాధ్యాయులు, తమ ఓటుతో సమాధానం చెప్పేసారని మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం టిడిపిదేనని నంద్యాల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి అన్నారు. వైసిపి నాయకులు చేసిన కుయుక్తులను మేధావులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఎమ్మెల్సి ఎన్నికల్లో తమ సమాధానంతో తిప్పికొట్టరని టిడిపి విజయం తథ్యమన్నారు.. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లకు వెయ్యి నుండి ఐదు వేల వరకు నగదును పంపిని చేశారని ధనబలంతో వైసిపి నాయకులు అధికారం చేజికించుకోవాలని చూస్తున్నారని ఆయన విమర్శలు గుప్పించారు. ప్రజలను మోసం చేసి ఒక్క అవకాశం అంటూనే అధికారంలోకి వచ్చి రాష్ట్రములోని అన్ని వర్గాల ప్రజలను విద్యార్థులను, నిరుద్యోగులను, ఉద్యోగులను, మహిళలను, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వనిదే అన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్కరంటే ఒక్కరు బాగుపడిందిలేదన్నారు. వైసిపి పాలనకు ఓటమి తప్పదన్నారు వైసిపి పాలకులు ఎన్ని కుయుక్తులు చేసిన ప్రజలు తిప్పికొటేందుకు సిద్ధంగ ఉన్నారని అన్ని గమనిస్తూ ఉన్నారని 2024 ఎన్నికల్లో ప్రజలే సమాధానం చెబుతారని ఈ రాక్షస పాలనను సగనంపుతారన్నారు.. ఈ ఎన్నికలు ప్రశంతంగ నిర్వహించేదుకు కృషిచేసిన టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగు యువత, తెలుగు మహిళ, మరియు అధికారులకు మీడియా మిత్రులకు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అనంతరం టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున మాట్లాడుతూ బిసి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి వారిని సర్పంచులుగ, ఎంపీటీసీలుగ, జడ్పీటీసిలుగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ లు కల్పించింది రాజకీయంగ ప్రోత్సహించింది టిడిపినేనని బిసి లు ఎప్పుడు టిడిపి వైపే ఉంటారని అయన తెలిపారు..... ఈ కార్యక్రమంలో బెస్త సాధికార కమిటి జిల్లా అధ్యక్షులు పిజి వెంకటేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు...

## టిడిపి కార్యకర్తలపై వైసిపి కార్యకర్తల దాడి



అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటపురం గ్రామ తెదేపా కార్యకర్తలపై వైసిపి వర్గీయుల దాడిలో వినయ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చురుగ్గా పని చేశారని తెదేపా కార్యకర్తలపై కాపుగాసి దాడి చేయడం జరిగింది. కర్ణాటక ప్రాంతం పరుశురాంపురం ప్రాంతంలో హోటల్లో భోజనం చేస్తుండగా టీడీపీ కార్యకర్తల పైన ఒక్కసారిగా మందు సీసాలతో మూకుమ్మడిగా దాడి చేశారు.గాయపడిన కార్యకర్తలను పరామర్శించి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగ ఉంటుందని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు తెలియజేసారు. తెదేపా కార్యకర్త వినయ్‌కు తలకు బలమైన గాయాలు తగలడంతో మెరుగైన చికిత్స కోసం చెళ్ళికెర హాస్పిటల్ కి తరలించారు, పరామర్శించిన వారిలో బ్రహ్మసముద్ర మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, పార్లమెంట్ క్లస్టర్ ఇంచార్జ్ తలారి సత్తి, సెట్టూరు మండల కన్వీనర్ టీ.ఆర్. తిప్పేస్వామి, పార్లమెంట్ అధికార ప్రతినిధి రామరాజు, ఎంపీటీసీ లింగప్ప, మాజీ బిసీ సెల్ అధ్యక్షులు నగేష్, తదితరులు ఉన్నారు.

## కుక్కల దాడిలో గాయపడ్డ ధనుష్‌ని పరామర్శించిన బత్యాల



రాజంపేట పట్టణంలో కుక్కల దాడిలో ఎల్.కె.జి బాలుడు ధనుష్ తీవ్రంగా గాయపడిన విషయం మనందరికీ తెలిసిందే. బుధవారం నాడు తిరుపతి నగరంలోని హేలియోస్ హాస్పిటల్ నందు కుక్కల దాడిలో గాయపడ్డ ధనుష్ చికిత్స పొందుతూ ఉండగా హాస్పిటల్‌కు వెళ్లి ధనుష్‌ను పరామర్శించి వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనకు పూర్తి నైతిక బాధ్యత మున్సిపల్ ఛైర్మన్‌దేనని ఈ సంఘటనపై ఇంతవరకు చైర్మన్ వైపు నుండి ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమని వారు ఆ పదవిలో ఉండాల ,లేదా అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ధనుష్ ను తిరుపతి హేలియోస్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించి వారి కుటుంబసభ్యులకు భరోసా కల్పించి మానవతా దృక్పథంతో పనిచేస్తున్నారు. కుక్కల బెడద ఎక్కువైందని చట్ట ప్రకారం పశుసంవర్ధక శాఖ వారికి కుక్కలు పట్టించి వాటికి సంతాన ఉత్పత్తి కలగకుండా ఇంజక్షన్లు వేసి వదలాల్సిన పరిస్థితి ఉందని., అలా చేయకపోవడంతో వీధి కుక్కలు పెరిగిపోతున్నాయని ఏది ఏమైనా నైతిక బాధ్యత మున్సిపల్ ఛైర్మన్ దేనని పేర్కొన్నారు.అలాగే కుక్కలు పట్టుకోవడం లో తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని. కొద్దిరోజుల క్రితం మందపల్లి హరిజనవాడకు చెందిన ఓ నిరుపేద దళిత కుటుంబీకుడైన ఊట్ల చంద్ర గొర్రెలు మేపుకొని జీవనం సాగించేవాడని వాటిలో 15 గొర్రెలను కూడా కుక్కలు అతి దారుణంగా చంపేశాయని. అలాగే నందలూరు మండలంలోని చింతకాయలపల్లిలో ఇంకా పలు చోట్ల కుక్క దాడి వల్ల గొర్రెలు ,మేకలు మృతి చెందిన సంఘటన మనం చూసామని అన్నారు. ఈ రోజు కూడా రాజంపేట పట్టణంలో వాకింగ్ కి వెళ్లి వస్తున్న ఒక టీచర్ ని, పెనగలూరు నుండి వస్తున్న భార్యాభర్తలు ఇద్దరూ కుక్కను తప్పించబోయి బోలు గుద్దుకుని కాళ్లు విరిగాయని, చిట్వేల్ మండలం నేతివారిపల్లి లో ఒక వృద్ధురాలిపై కూడా కుక్కలు దాడి చేశాయని తెలియజేశారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్. ధర్మవరం నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు.





### లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయండి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అమడుగూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 17 తర్వాత నారా లోకేష్ పాదయాత్ర పుట్టపర్తి నియోజకవర్గం లోకి వస్తుందని ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

### లోకేశ పాదయాత్రపై విస్తృతస్థాయి సమావేశం

ధర్మవరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీడీపీ నియోజకవర్గ ఇనచార్జ్ పరిటాలశ్రీరామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ యువగళం పాదయాత్ర విజయవంతం చేయడానికి అవసరమైన కార్యాచరణతో ముందుకెళ్లడానికి టీడీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఈ సమావేశంలో సలహాలు, సూచనలు తీసుకుంటారని తెలిపారు. పాదయాత్ర విజయవంతం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా యువకులు 1000 మంది సభ్యులతో యువగళం దళం పేరుతో ఒక బృందం ఏర్పాటుచేస్తారని పేర్కొన్నారు. నియోజవర్గంలో పాదయాత్ర ప్రారంభం నుంచి ముగిసేవరకు ఆ బృందం సభ్యులు పాదయాత్ర వెన్నంటే ఉండాలన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



"వివేకానందరెడ్డి గారిని అత్యంత దారుణంగా చంపేసిన హంతకులే, నాలుగేళ్లుగా నాలుగు కట్టుకథలు వినిపించారు. బాబాయ్ హత్యకేసులో సీబీఐని బెదిరిస్తూ, దర్యాప్తునకి ఆటంకం కలిగిస్తున్న అసలు నిందితులైన అబ్బాయిలని అరెస్టు చేయాలి."
- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## తలారి మస్తానప్పకు సన్మానం



టిడిపి వాల్మీకి సాధికార కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన తలారి మస్తానప్పకు టిడిపి నాయకులు సన్మానించారు. గుంతకల్లులోని మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ క్యాంపు కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తలారి మస్తానప్ప పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు ఆ పదవి ఇవ్వడం జరిగిందని భవిష్యత్తు లో ఆయన మరిన్ని పదవులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి రాయల్ రామయ్య, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు జన్మదిన వేడుకలు



ఘనంగా తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. బుధవారం స్థానిక నీరుగట్టు వారి పల్లె లోని ఆయన స్వగృహం నందు జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయన పలువురు టిడిపి నాయకులు పుష్ప గుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్జె. వెంకటేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ ఏ. మస్తాన్, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు, మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు అరుణ్ తేజ, ప్రణయ్ రాయల్, మోడెం నాగరాజు, రమణతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకార్తలు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారు

కాళహస్తిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. సీనియర్ కాసారం రమేష్ మీడియాతో మాట్లాడుతూ నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసిన మహిళ ఆపేదానికి వస్తే మా తెలుగుదేశం నాయకులు మీద ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి చాలా ఇబ్బంది పెట్టారు. పోలీసులు కూడా పట్టించుకోలేదు అధికార పార్టీ దొంగ ఓట్లు వేస్తుంటే, చూస్తుంటే పోలీసులే కళ్ళు మూసుకున్నారు. ప్రజల్ని మోసం చేసి ఓట్లు తగ్గించుకున్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే మీకు బుద్ధి చెప్తారని కాసారం రమేష్ మీడియాతో వెల్లడించారు.

# గుక్కెడు నీరు అందించండి మహాప్రభో..!



అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని చెప్పుకునే ప్రభుత్వం వేసవి సమీపిస్తుండంతో గిరిజన గ్రామాలకు తాగునీటి సమస్యకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. మడకశిర మండల పరిధిలోని ఆమిదాల గొంది పంచాయితీ టిడిపల్లి తాండకు రెండు నెలల నుండి తాగునీరు అందడం లేదు ఈ తాండాలో 65 కుటుంబాలు ఉన్నాయి. కాలనీలో తాగునీరు మోటారు చెడిపోయి రెండు నెలలు అవుతుండడంతో ఈ కాలనీవాసులు తాగునీరు కావాలంటే ఒకటిన్నర కిలోమీటర్ల దూరం వెళ్లి తాగునీరు తీసుకురావలసిస్తున్న దుర్భర పరిస్థితి నెలకొంది అంతేకాకుండా బడికి వెళ్లి చదువుకోవాల్సిన చిన్నపిల్లలు బిందెలతో తాగునీరు కోసం ఒకటిన్నర కిలోమీటర్లు నడిచి వెళ్లి తాగునీరు తీసుకురావడం బాధాకరం. పిల్లలకు పుస్తకాలు అందించి బడికి పంపించవలసిన తల్లితండ్రులు త్రాగునీరు కోసం ఖాళీ బిందెలు చేతికి ఇచ్చి పంపిస్తుంటే స్థానిక అధికారులు . రాజకీయ నాయకుల కు భాద అనిపించడం లేదా అంటూ ఆ గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు , ప్రజాప్రతినిధులు టిడిపి తాండ లో ఉన్నటువంటి త్రాగునీరు మోటారును సరిచేసి ఆ కాలనీవాసులకు త్రాగునీరు అందించాలని ఆ కాలనీ గిరిపుత్రులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి: పర్వతనేని



ముసునూరు మండలం ప్రముఖ పారిశ్రామికవేత్త, నూజివీడు నియోజకవర్గ యువనాయకులు పర్వతనేని గంగాధర్(పండు)ను చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గానికి తమ సహాయ సహకారాలు అందించాలని కోరగా. తప్పకుండా సహకారం అందిస్తానని. పర్వతనేని గంగాధర్ మాట ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నాయకులు గంగాధర్ మాట్లాడుతూ, చింతలపూడి నియోజకవర్గ పరిధిలో పల్లి శ్రీను చేస్తున్న సేవా కార్యక్రమాలు, పార్టీ పట్ల పనిచేస్తున్న నిబద్ధతను అభినందించారు. అన్ని రంగాల్లో యువత ముందుండాలని, మన రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనకబడి పోయిందని ఇప్పటి తరం వారంతా ఇప్పుడు ఉన్న వ్యవస్థలో అనేక మార్పులు తీసుకురావలసిన అవసరం ఉందని అన్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన పార్థసారథి



శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం గుట్టూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కదిరి రఘుమూర్తి అనారోగ్యంతో ఆపరేషన్ అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకొంటుండగా బుధవారం టీడీపీ జిల్లా అధ్యక్షులు బి. కె. పార్థసారథి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బారాయుడు, డి. కె. నాగప్ప, బోయ ఆదిశేషు, కదిరి నాగరాజు, మల్లేష్, రమేష్, ఆంజనేయులు, నాగేష్, హేమాద్రి, వెంకటేష్, రవికుమార్, హరి, భాస్కర్, అమ్మవారిపల్లి సిద్దప్ప, రాజేష్, నారాయణ స్వామి, గౌరి శంకర్, మునిమడుగు రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జవహర్



చాగల్లు మండలంలో గౌరిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తాళ్ళూరి రామకృష్ణ తల్లి ఇటీవల మరణించడం జరిగింది. బుధవారం రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కె. ఎస్ జవహర్ ఆమె చిత్రపటం కి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు కొవ్వూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి రాజమహేంద్రవరం పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి బూరుగుపల్లి వీర రాఘవులు , జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రసాద్ , కొవ్వూరు మాజీ ఏఎంసీ చైర్మన్ వేగి చిన్న చాగల్లు మండల టిడిపి సీనియర్ నాయకులు కరుటూరి సతీష్ గౌరిపల్లి గ్రామ పార్టీ నాయకులు జేజే . గౌరిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి సురేంద్ర , మల్లవరం గ్రామ పార్టీ నాయకులు కోడూరి కాశీ గారు, చంద్రవరం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మద్దిపాటి వీర రాఘవులు మల్లవరం గ్రామ క్లస్టర్ సభ్యులు వెంకట కృష్ణ గౌరిపల్లి గ్రామ టిడిపి నాయకులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# సంపాదకీయం




## నిరసన గళాలు పెను చిచ్చు కాక మానదు

జగన్ అరాచక పాలన, మరీ ప్రహసనంలా మారిన ఎన్నికల నిర్వహణపై కొన్నాళ్లపాటు మౌనం దాల్చిన మేధావులు, ప్రజాస్వామిక వాదులు మళ్లీ గళాలు విప్పుతున్నారు. జగన్ పాలనలో జరుగుతున్న అన్ని విషయాలపై వారు తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరసన స్వరాలు వినిపించాలంటే ఇంతకు ముందు ఒకటి రెండు సార్లు ఆలోచించేవారు. ఇప్పుడు పరిస్థితిలో బాగా మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. జగన్ పాలనపై విమర్శలు చేయాలంటే ముందు వెనక ఆలోచించే మేధావి వర్గంలో ఇప్పుడు మళ్లీ రాష్ట్రంలో కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలపై ప్రశ్నించే తత్వం పెరుగుతోంది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, దీనివల్ల రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయని, రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. ఇప్పుడు రిటైర్డు బ్యూరోక్రాట్లు, గతంలో ప్రభుత్వంలో ఉన్నత హెూదాలలో పని చేసిన వారు ఆ గొంతుకలకు తోడయ్యారు. వారు తమ ఆవేదనను, ఆగ్రహాన్ని బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ తీరుపై రిటైర్డ్ ఐఏఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం తీవ్రంగా స్పందించడమే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ఆయన ఎన్నికల కమిషన్‌కు ఘాటైన పదాలతో లేఖ రాశారు. ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న గొడవలు, బోగస్ ఓట్లు, తదితర పరిణామాలపై ఎన్నికల కమిషన్ మౌనంగా ఉండడానికి వీల్లేదని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. ఘర్షణలు నిబంధనల ఉల్లంఘనల పట్ల సుబ్రహ్మణ్యం తన లేఖలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంతటి ప్రహసనమైన ఎన్నికలు, ఎన్నికల యంత్రాంగం ఈ అరాచకాలను ఎలా కప్పిపుచ్చుతుందని ఆయన ప్రశ్నించిన తీరు ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలా జరిగాయో ఇట్టే అర్థమవుతోంది. ఈ పరిణామాలన్నీ మీడియాలో వచ్చిన కూడా మీరంతా మౌనంగా ఉన్నారు. వాటిని అడ్డుకునే అధికారం మీ చేతిలో ఉన్నా, ఎందుకు చేయలేకపోయారంటూ ఆయన ఎన్నికల కమిషన్‌ను నిలదీసిన విధానం ఎన్నికల కమిషన్ నోట మాటరాని పరిస్థితిగా అభివర్ణించవచ్చు. ఇది నిజంగా తిరుగులేని సాక్ష్యంగా నిలిచింది. తిరిగి ఎన్నికలు నిర్వహించే అధికారం ఎన్నికల కమిషన్ ఉంది కాబట్టి జరిగిన పరిణామాల బట్టి చట్టపరంగా పరిశీలించి సత్వర నిర్ణయాలు తీసుకోవాలని సుబ్రమణ్యం చేసిన హితవులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చెవులకు ఎక్కుతాయో లేదో ఎదురు చూడాలి. వైసిపి పాలన విధానాలపై మాట్లాడాలని చాలాసార్లు మీడియా పలు ప్రయత్నాలు చేసినా ఎప్పుడు స్పందించని ఎల్వీ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై తనకై తాను స్పందించారంటే ఎన్నికల్లో ఎన్ని ఘోరాలు, దారుణాలు జరిగాయో అర్థం చేసుకోవచ్చు. ఆయన స్పందించిన తీరు మరింత మంది బ్యూరో క్రాట్లకు, ప్రజాస్వామిక వాదులకు ప్రభుత్వ విధానాలపై నిరసన గలం విప్పుతున్న వారికి నూతన ఉత్సాహాన్ని కలిగిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. నిరసన గల్లాలు విప్పుతున్న వాళ్లపై కేసులు పెట్టడం, వేధించటం ఎక్కువ కాలం చెల్లుబాటు కాదన్న విషయాన్ని వైసిపి పాలకులు గ్రహించాలి. ఈ నిరసన గళాలు ఉప్పెనలా మారుతాయి. వచ్చే సాధారణ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అందులో కొట్టుకుపోవడం ఖాయంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఘర్షణలు, దాడులు జరిగినప్పుడు రివర్స్ టెండరింగ్ మాదిరిగా దాడులు చేసిన మూకలపై కాకుండా బాధితులపై కేసులు పెట్టి జైల్లోపెట్టిస్తున్న జగన్ సర్కార్ ఈ విషయం గ్రహించి తీరు మార్చుకుంటుందన్న ఆశ ఎవరికీ లేదు. కానీ.పాలకులు మారకపోతే ప్రజలే వారిని మారుస్తారని చరిత్ర చెబుతున్న వాస్తవం.

# వివేక హంతకులకు జగన్ అండ : వర్ల రామయ్య

వివేకానందరెడ్డి ఘోరంగా హత్యగావింపబడి 4ఏళ్లుఅవుతున్నా, అసలు ముద్దాయిలు ఎవరో తేలలేదని, హత్యకేసు దర్యాప్తుచేస్తున్న సీబీఐకి రాష్ట్రప్రభుత్వం అడుగడుగునా అడ్డుతగులు తోందని, దర్యాప్తుచేస్తున్న అధికారులపై దాడులు, తప్పుడుకేసులకు పాల్పడుతున్నారని, అధికారంలోనివారు దర్యాప్తును అడ్డుకోవడానికి చేయాల్సిందంతా చేస్తున్నందునే ఇప్పటికీ కేసులో న్యాయం జరగలేదని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్లరామయ్య తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు .
వివేకాహత్యకేసు దోషులకు జగన్ అండ ఉండబట్టే, సీబీఐ కేసువిచారణలో కిందామీదా పడుతోంది. 4ఏళ్లు అయినా ఇప్పటికీ దోషుల్ని అరెస్ట్ చేయలేకపోయింది.
"వివేకాను చంపినవారికి శిక్షపడాలంటూ దేశవ్యాప్తంగా జస్టిస్ ఫర్ వై.ఎస్.వివేకా అనే హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. దేశంలో, రాష్ట్రంలో ఎన్నోహత్యలు జరిగిఉంటాయికానీ, వివేకాహత్య కు పట్టిన దరిద్రం, శనిమాత్రం ఇంకా వదల్లేదు. సీబీఐ వంటిదర్యాప్తు సంస్థే హత్యకేసు విచార ణకు కిందామీద పడుతోంది.
దానికికారణం రాష్ట్రంలో అధికారంలోఉన్న పెద్దల ఆశీస్సులు హత్యకు పాల్పడినవారికి ఉండటమే. హంతకుల్ని వెలికితీయడానికి సీబీఐ తంటాలు పడు తుంటే, రాష్ట్రప్రభుత్వంమాత్రం దర్యాప్తుసంస్థకు అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తోంది. అందుకే నాలుగేళ్లు అవుతున్నా వై.ఎస్.వివేకాహత్య కేసుతేలలేదు. హత్యకేసులోని హంతకులందరూ బయటకురావాలని రాష్ట్రమంతా ఉత్కంఠతో ఎదురుచూస్తోంది. వై.ఎస్.వివే కానందరెడ్డిని హత్యచేసిన హంతకులు ఎవరో తెలిసికూడా ప్రభుత్వంలోని పెద్దలు కిమ్మన కుండా కూర్చున్నారు. హత్యచేసినవారిని కాపాడుతూ, కేసువిచారణను అడ్డుకుంటున్న అ దృశ్యశక్తి, అసామాన్యశక్తి సామాన్యుడుకాడు. నయానా భయానా రాష్ట్రఅధికారం చేజిక్కించు కున్నజగన్మోహన్ రెడ్డి. దేశవ్యాప్తంగా 'జస్టిస్ ఫర్ వై.ఎస్.వివేకా' హ్యాష్ ట్యాగ్ హైట్రెండ్ అవుతున్న వేళ కూడా స్పందించనందుకు జగన్, రాష్ట్ర పోలీస్ శాఖ సిగ్గుపడాలి.
హత్యజరిగిననాడు జగన్మోహన్ రెడ్డి దంపతులతో అవినాశ్ రెడ్డి ఏం మాట్లాడాడో తెలుసుకోవాలన్న ఉత్కంఠ ప్రజలందరిలో ఉంది.
వివేకాహత్య గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏమైనా తెలుసా అని ప్రశ్నిస్తున్నా? నాలుగేళ్లక్రితం ఇదేరోజున హత్యజరిగిననాడు తెల్లవారుజామున జగన్మోహన్ రెడ్డికి ఫోన్ చేసిన వై.ఎస్.అవినాశ్ రెడ్డి ఆయనతో ఏంమాట్లాడాడు? ఆయనతోకాకుండా, జగన్మోహన్ రెడ్డి సతీమణితో కూడా అవినాశ్ రెడ్డి మాట్లాడాడు. వారిద్దరితో ఆరోజున అవినాశ్ రెడ్డి ఏం మాట్లాడాడు? ఏవార్తకోసం జగన్మోహన్ రెడ్డి దంపతులు అవినాశ్ రెడ్డిఫోన్ కోసం ఉత్కంఠతో ఎదురుచూశారని ప్రశ్నిస్తున్నాం. చట్టానికి, న్యాయానికి వ్యతిరేకంగా తాను వ్యవహరించను అని ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసిన జగన్మోహన్ రెడ్డి, వివేకాహత్యతాలూకా నిజాలను, అవి నాశ్ రెడ్డితో తానుమాట్లాడిన వివరాలను ఎందుకు బహిర్గతపరచరు? తనకు తెలిసిననిజాల ను సీబీఐ అధికారులకు ఎందుకు చెప్పరు? హత్యజరిగిన నాడు అవినాశ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి దంపతులతో మాట్లాడి, వారికి అన్నీవివరాలుచెబితే, అన్నీతెలిసివారు సీబీఐకి వాస్తవా లు చెప్పకపోతే, వారిద్దరూ నేరస్తులే అవుతారు. జగన్మోహన్ రెడ్డి దంపతుల్ని సాక్షులుగానో, ముద్దాయిలుగానో విచారించకపోతే వివేకాహత్యకేసు దర్యాప్తు అసంపూర్తిగా మిగిలినట్టేలెక్క. బాబాయ్ ని చంపినవారు ఎవరైనావారిని శిక్షించాల్సిన జగన్మోహన్ రెడ్డే దోషుల్ని కాపాడటా నికి ప్రయత్నిస్తే, చరిత్రఎన్నటికీ ఆయన్ని క్షమించదు. హత్యకేసు దర్యాప్తులో సీబీఐకి సహ కరించాల్సిన రాష్ట్రపోలీస్ ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తోంది? ముఖ్యమంత్రి ఆదేశాలతోనే ఏపీ పోలీస్ కేసుదర్యాప్తులో అంటీముట్టనట్టు వ్యవహరిస్తోందా?
వివేకాహత్యకేసుని సీబీఐ దర్యాప్తువరకు తీసుకొచ్చిందన్న కక్షతోనే వై.ఎస్.సునీత, ఆమెభర్తను దోషుల్ని చేయడానికి కొత్తకుట్రకు తెరలేపారు. ముఖ్యమంత్రి అధికారం, హెూదా ఏవీ వివేకానుచంపినవారిని కాపాడలేవు. వై.ఎస్.వివేకా కుమార్తె డాక్టర్ సునీత హైకోర్టుని ఆశ్రయించి, వివేకాహత్యకేసు దర్యాప్తుని సీబీఐ కి అప్పగించేలాచేశారన్న అక్కసుతోనే ఆమె, ఆమెభర్తే వివేకానందరెడ్డిని చంపించారు అన్న దుష్ప్రచారానికి తెరలేపారు. వారిద్దరే వివేకానందరెడ్డిని చంపిఉంటే, హత్యజరిగిననాడే జగన్, అవినాశ్ రెడ్డి ఆమాటఎందుకు చెప్పలేదు? సునీతమీద కక్షతోనే కావాలనే ఆమెను, ఆమెభర్తను కేసులోకి లాగాలని చూస్తూ, కొత్తకథలు అల్లుతున్నారు. తనతండ్రిని చంపింది ఎ వరో తెలుసుకోవడంకోసం ఆమెపడిన కష్టం అంతాఇంతాకాదు. సునీత గతంలో జగన్మోహన్ రెడ్డినికలిసి తనతండ్రిహత్యలో అవినాశ్ రెడ్డిప్రమేయం ఉందనిచెప్పినప్పుడు, జగన్ అతనిపై కేసుపెడితే, బీజేపీలోకి వెళతాడు..ఏమవుతుంది అన్నది నిజంకాదా? సీబీఐదర్యాప్తు గట్టిగా జరిగేలాచూసి అవినాశ్ రెడ్డిని శిక్షించేలా చూడుఅన్నయ్యా అని సునీతకోరితే, మీరు ముఖ్యమంత్రిగా వ్యవహరించారా జగన్ గారు? సీబీఐని ఎంతగా అడ్డుకున్నా కూడా అసలు దోషుల్ని తప్పించడం ముఖ్యమంత్రితరం కాదని తేల్చిచెబుతున్నాం. ముఖ్యమంత్రి అధికా రం, హెూదా ఏవీ వివేకాహత్యకేసు దోషుల్ని కాపాడలేవని ఛాలెంజ్ చేసి చెబుతున్నా. సీబీఐ గూగుల్ టేకౌట్ ద్వారా అవినాశ్ రెడ్డి ఫోన్ డేటా మొత్తం బట్టబయలుచేశాక, అతను తమతో ఏం మాట్లాడారో బహిర్గతంచేయాల్సిన బాధ్యత జగన్మోహన్ రెడ్డి దంపతులపైనే ఉంది. దేశ వ్యాప్తంగా ట్రెండ్ అవుతున్న జస్టిస్ ఫర్ వివేకా హ్యాష్ ట్యాగ్ విషయాన్ని రాష్ట్ర ఇంటిలిజెన్స్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నాం. వివేకాఆత్మకు శాంతికలగాలంటే జగన్ అసలు ముద్దాయిల్ని అరెస్ట్ చేయమని తక్షణమే సీబీఐకి లీక్ ఇవ్వాలని.. ఒక సామాన్యుడి గా కోరుతున్నాను. హూ కిల్డ్ బాబాయ్ ప్రశ్నకు కిల్డ్ అబ్బాయ్ అనే సమాధానం ప్రజల నాలుకలపైఉంది.
దాన్నిచట్టబద్ధంచేయాల్సిన గురుతరబాధ్యత ముఖ్యమంత్రిపైనే ఉంది. వివే కా హత్యకేసు విచారణ వివరాలను సీబీఐ తక్షణమే హైకోర్టుకి నివేదించి, ఎవరిని విచారించాల్సి ఉందో చెబితే, న్యాయస్థానం వెంటనే వారిని అదుపులోకి తీసుకోండని చెప్పడం ఖాయం" అని రామయ్య స్పష్టంచేశారు.



# ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఈ రాష్ట్రంలో జగన్ పని అయిపోయింది. 'ఇదేంఖర్మ మన రాష్ట్రానికి" ద్వారా చంద్రబాబు, "యువగళం" ద్వారా లోకేశ్, "వారాహి" ద్వారా పవన్ ముప్పేటదాడితో అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి వైసిపిది.

- నిమ్మల రామానాయుడు, పాలకొల్లు ఎమ్మెల్యే







## వినూత్న నిరసన

సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం వైఖరికి నిరసనగా ప్లేకార్డ్స్ పట్టుకొని ర్యాలీగా అసెంబ్లీకి వెళ్లిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు.

# ఏపిలో యధేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన

### గన్నవరం ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు పట్టాభి ఫిర్యాదు



గన్నవరం టీడిపి కార్యాలయంపై వైసీపీ మూకలు దాడి చేయడమే కాకుండా తనను అక్రమ అరెస్టు చేసి తీవ్ర మానసిక, భౌతిక క్షోభకు గురిచేశారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం న్యూఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమీషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు కమీషన్ సభ్యులు రాజీవ్ జైన్‌ను కుటుంబంతో సహా కలిసి తన ఫిర్యాదును అందజేశారు. ఫిర్యాదులోని అంశాలు ఆయన మాటల్లోనే..... కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాలతో నన్ను అక్రమ అరెస్టు చేసి సెల్ ఫోన్ బలవంతంగా లాక్కున్నారు. గంటల తరబడి పోలీస్ వాహనంలో త్రిప్పుతూ నిర్మానుష్య ప్రదేశాల్లో ఆపుతూ గుడివాడ పరిసర ప్రాంతాల్లో తిప్పారు. చివరగా ఎస్పీ ఆదేశాలతో తొట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విద్యుత్ సరఫరా తొలగించి.. సిబ్బందిని బయటకు పంపించారు. అనంతరం ముగ్గురు మాస్క్ ధరించిన వ్యక్తులతో దాదాపు 40 నిముషాల పాటు భౌతికంగా హింసించారు. 20వ తేదిన అరెస్టు చేసి 21వ సాయంత్రం వరకు అరెస్టు విషయాన్ని నా కుటుంబ సభ్యులకు చెప్పలేదు. వైద్యపరీక్షల్లో ఎం.ఆర్.ఐ స్కాన్ చేయించాలని అభ్యర్ధించినా అనుమతించలేదు. నా సతీమణిని కూడా గృహనిర్బంధం చేశారు. ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా బయట పోలీసులను పెట్టి భయాందోళనలకు గురిచేశారు. అప్పటికి నాలుగు సార్లు నాపైన, మా ఇంటిపైన దాడి చేశారు. చిన్నబిడ్డ అయిన నా కుమార్తెను కూడా భయాందోళనలకు గురిచేశారని కమీషన్ సభ్యులు రాజీవ్ జైన్‌కి వివరించారు.

**ఫిర్యాదు రిజిస్టర్ చేయించిన రాజీవ్ జైన్**

రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతిపక్షపార్టీ నాయకులపైన జరిగిన దాడులు, అక్రమ అరెస్టుల ఉదంతాలను రాజీవ్ జైన్‌కి తెలియపరిచారు. దాదాపు అరగంట పాటు జరిగిన సమావేశంలో రాజీవ్ జైన్ రాష్ట్రంలో నెలకొన్న దారుణమైన పరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకుని నేను అందించిన ఫిర్యాదుపై తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వెంటనే తన సిబ్బందిని పిలిచి ఫిర్యాదును రిజిస్టర్ చేయాలని ఆదేశించి అక్కడికక్కడే ఆ పని పూర్తి చేయించారు.

**మానవ హక్కుల కమీషన్ నిబంధనలు పాటించలేదు**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(1)లో పౌరులకు ప్రసాధించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించారని. ఏ కారణం చేత నన్ను అరెస్టు చేస్తున్నారో కనీస సమాచారం ఇవ్వలేదని, అరెస్టుల సమయంలో గౌరవ సుప్రీంకోర్టు జితేంధర్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్, డి.కె బసు వర్సెస్ స్టేట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ కేసుల్లో ఇచ్చిన మార్గదర్శకాలను గానీ, మానవ హక్కుల కమీషన్ నిబంధనలు గానీ పాటించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మానవ హక్కులను ఉల్లంఘించి, నన్ను శారీరకంగా మానసికంగా తీవ్ర విషాదంలోకి నెట్టి చిత్రహింసలకు గురిచేసిన పోలీసు అధికారులపై సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని పట్టాభిరామ్ కోరారు.



పెనమలూరు మండలం పెనమలూరు గ్రామంలో వెలుగు దేశం సాఫ్వేర్ సంస్థను ప్రారంభించారు. బందరు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావు, పెనమలూరు మాజీ శాసనసభ్యులు బోడే ప్రసాద్, కొనకళ్ల జగన్నాధరావు, పెనమలూరు మండల పార్టీ అధ్యక్షుడు దొంతగాని పులేశ్వరవురావు, మారుపుడి ధనకోటేశ్వరావు, కోయ ఆనంద్, సంగెపు రంగారావు, చిగురుపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీని సంక్షోభంలో నెట్టారు : దేవినేని ఉమా



ఆంధ్రప్రదేశ్‌ను వైసిపి ప్రభుత్వం అప్పులో ఊబిలో కూరుకుపోయే పరిస్థితిని తీసుకోచ్చారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ట్వీట్ ద్వారా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. రుణం దక్కితేనే పింఛన్లు, అప్పు పుడితేనే ఉద్యోగాలకు జీతాలు ఇచ్చే పరిస్థితికి తెచ్చారన్నారు. సిఎం జగన్ పాలనలో ఏపీ ఏడాదిలో 331 రోజులు అప్పుల్లోనే ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం తీసుకునే గ్యారెంటీ రుణాలనీ రహస్యంగా ఉంచడంలో అంతర్యం ఏమటని ఆయన ప్రశ్నించారు. తీసుకున్న రుణాలతో అభివృద్ధి పనులు ఏమైనా చేశారా అంటే అది లేదని విమర్శించారు. వైసిపికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడిపిని గెలిపించాలని ఆయన కోరారు.

బడ్జెట్ అంచనాలకు, వాస్తవిక ఖర్చులకు ఎక్కడా పొంతన లేదు. ఆదాయవ్యయాల్లో 1.4 లక్షల కోట్ల వ్యత్యాసం. మూడేళ్లుగా కాగ్ హెచ్చరికలను. సూచనలను ఏమాత్రం పట్టించుకోని సర్కార్. సకాలంలో ఉద్యోగులకు కనీసం జీతాలు ఇవ్వరు పెండింగ్ బిల్లులు చెల్లించరు బడ్జెట్ అంచనాలు మాత్రం ఘనం. వస్తున్న ఆదాయం తెస్తున్న లక్షలకోట్ల అప్పులు ఎటు పోతున్నాయి? కాకి లెక్కలతో ఏపీ ఆర్థిక పరిస్థితిని జగన్ గందరగోళంలో పడేశారన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఇంగ్లండ్‌లో రాహుల్ గాంధీ ప్రసంగాలకు అబద్ధాలే పునాదులని దుయ్యబట్టారు. భారత దేశంలోని విశ్వవిద్యాలయాల్లో మాట్లాడటానికి తనకు అవకాశం రావడం లేదని ఆయన ఆరోపిస్తున్నారని. అది ప్రజాస్వామ్యం చచ్చిపోవడానికి సంకేతమని చెప్తున్నారని మండిపడ్డారు.

- స్మృతి ఇరానీ,కేంద్ర మంత్రి

# 'సుప్రీం' ను ఆశ్రయించిన కవిత

## 24న విచారణకు అంగీకారం



ఈడీ సమన్లను నిలిపివేసి తనకు రక్షణ కల్పించాలని కోరుతూ తెలంగాణ సీఎం కే చంద్రశేఖర్ రావు కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కే కవిత వేసిన పిటిషన్‌ను మార్చి 24న విచారించేందుకు సుప్రీంకోర్టు బుధవారం అంగీకరించింది. ఢిల్లీలో ఇప్పుడు చేసిన ఎక్సైజ్ పాలసీలో అక్రమాలకు సంబంధించి కవితను ఇప్పటికి రెండుసార్లు ఈడీ ఇ=విచారణ నిర్వహించింది. మళ్లీ మరోసారి ఆమెను తమ ఎదుట హాజరు కావలసిందిగా ఈడీ ఆదేశించింది. మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఈడీ అరెస్టు నుంచి తనను తప్పించాల్సిందిగా ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆమె పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహాతో కూడిన ధర్మాసనం మార్చి 24న వినడానికి అంగీకరించింది. 'ఒక మహిళను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయానికి పిలవవచ్చా?' ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణను కోరుతూ ఆమె న్యాయవాది అన్నారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని లాయర్ అన్నారు. మార్చి 11న మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గంటల తరబడి ప్రశ్నించింది. కవిత గతంలో తన తండ్రి, ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు కేంద్రంపై చేస్తున్న పోరాటానికి వ్యతిరేకంగా ఈ బెదిరింపు వ్యూహాలని ఆరోపించారు. ఈడీ ఎదుట కవిత హాజరైన సౌత్ గ్రూప్‌లో శరత్‌రెడ్డి (అరబిందో ఫార్మా ప్రమోటర్), ఒంగోలు లోక్‌సభ స్థానం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు, కవిత తదితరులు ఉన్నారు. ఈ కేసులో కవిత "బినామీ పెట్టుబడులకు ప్రాతినిధ్యం వహించారని సౌత్ గ్రూప్ రిమాండ్ పేపర్లలో ఆరోపించిన ఫ్రంట్‌మెన్ అయిన హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అరుణ్ రామ్‌చంద్రన్ పిళ్లైపై కూడా ఈడీ ఆరోపించింది. లిక్కర్ వ్యాపారులకు లైసెన్సులు మంజూరు చేసేందుకు ఢిల్లీ ప్రభుత్వం 2021-22 ఎక్సైజ్ పాలసీని కార్టెలైజేషన్‌కు అనుమతించిందని, దాని కోసం లంచాలు చెల్లించినట్లు ఆరోపించిన కొంతమంది డీలర్లకు అనుకూలంగా ఉందని ఆరోపించబడింది, ఈ అభియోగాన్ని అధిష్ఠానం తీవ్రంగా ఖండించింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆ తర్వాత ఈ విధానాన్ని రద్దు చేసింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సీబీఐ విచారణకు సిఫార్సు చేయడంతో పీఎంఎల్ఏ కింద ఈడీ కేసు నమోదు చేసింది.

## భూకుంభకోణం కేసులో లాలూ కుటుంబానికి బెయిల్

ఉద్యోగాలకు భూమి కుంభకోణంలో న్యాయమూర్తి ఎదుట హాజరైన బిహార్ మాజీ ముఖ్యమంత్రులు లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య రబ్రీ దేవి, దంపతుల కుమార్తె మిసా భారతికి ఢిల్లీ కోర్టు బుధవారం సాధారణ బెయిల్ మంజూరు చేసింది. పై ముగ్గురు, 13 మంది ఇతర వ్యక్తులకు కూడా ఈ కేసులో సమన్లు జారీ అయ్యాయి. రూ. 50,000 వ్యక్తిగత బెయిల్ బాండ్, అదే మొత్తాన్ని పూచీకత్తుగా అందించాలని కోర్టు ఆదేశించింది. 2004-09 వరకు లాలూ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు, భారతీయ రైల్వేలు రిక్రూట్‌మెంట్ కోసం నియమాలు, విధానాలను ఉల్లంఘిస్తూ, సెంట్రల్ రైల్వేలో అభ్యర్థుల సక్రమంగా నియామకాలు జరిగాయని కేసు దర్యాప్తు చేస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పేర్కొంది. క్విడ్ ప్రోకో ప్రకారం, అభ్యర్థులు "ప్రత్యక్షంగా లేదా వారి సమీప బంధువులు, కుటుంబ సభ్యుల ద్వారా లాలూ ప్రసాద్ యాదవ్ (అప్పటి కేంద్ర రైల్వే మంత్రి) కుటుంబ సభ్యులకు భూమిని 1/4 నుంచవ 1 వరకు అధిక తగ్గింపు ధరలకు విక్రయించారని దర్యాప్తు సంస్థ తెలిపింది. ఈనెల 6న సీబీఐ రబ్రీ దేవిని ఆమె పాట్నా ఇంట్లో ప్రశ్నించింది.

## మూడో రోజూ అదే సీన్ : లోక్ సభ వాయిదా

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ యూకేలో చేసిన 'ప్రజాస్వామ్యం దాడికి గురైంది' అనే వ్యాఖ్యపై ప్రతిపక్షాలు, ట్రెజరీ బెంచ్‌ల నినాదాల మధ్య లోక్‌సభ కార్యకలాపాలు బుధవారం మధ్యాహ్నం 2 గంటల వరకువాయిదా పడ్డాయి. సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. అదానీ గ్రూప్ స్టాక్ మానిప్యులేషన్‌పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లండన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో గాంధీ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ట్రెజరీ బెంచ్‌ల సభ్యులు కూడా కౌంటర్ నినాదాలు చేశారు. భారత ప్రజాస్వామ్య నిర్మాణాలపై దాడి జరుగుతోందని, దేశంలోని సంస్థలపై 'పూర్తి స్థాయి దాడి' జరుగుతోందని రాహుల్ వ్యాఖ్యానించడంపై బీజేపీ ఆందోళనకు దిగింది. అయితే ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో అంతర్గత రాజకీయాలను లేవనెత్తిన సందర్భాలను ఉటంకిస్తూ అధికార పార్టీపై కాంగ్రెస్ ఎదురుదెబ్బ తగిలింది. సోమవారం రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి సభా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. బుధవారం లోకసభ స్పీకర్ ఓం బిర్లా సభ్యులు తమ స్థానాలకు తిరిగి రావాలని, సభను నడపడానికి అనుమతించాలని పదేపదే కోరారు.

## ప్రతిపక్ష నేతల్ని అడ్డుకున్న పోలీసులు

అదానీ సమస్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఫిర్యాదు అందజేయడానికి పార్లమెంట్ హౌస్ నుంచి నిరసనగా బయలుదేరిన అనేక మంది ప్రతిపక్ష పార్టీల నాయకులను బుధవారం ఢిల్లీలోని విజయ్ చౌక్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. విపక్ష నేతలను ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లకుండా అడ్డుకోవడంతో వారు తిరిగి పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకున్నారు. దాదాపు 18 పార్టీల ప్రతిపక్ష ఎంపీల నిరసన మార్చ్‌కు పోలీసులు అనుమతించలేదని, అదానీ సమస్యపై వివరణాత్మక దర్యాప్తును తాము కోరుతున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. 144 సెక్షన్ విధించినందున ప్రతిపక్ష ఎంపీలు ముందుకు వెళ్లలేరని పోలీసులు తెలిపారు.

## పూణెలోని ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

పూణె నగరంలోని ధయారీ ప్రాంతంలోని ఒక ఫ్యాక్టరీలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం సంభవించినట్లు అధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 12 అగ్నిమాపక యంత్రాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ విషయంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. వల్సాద్ జిల్లాలోని వాపి ప్రాంతంలోని గుజరాత్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లోని కెమికల్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం సంభవించినట్లు అధికారులు తెలిపారు. పక్కనే ఉన్న రెండు కంపెనీలు కూడా మంటల్లో చిక్కుకున్నాయి.

# మళ్లీ చిక్కుల్లో బీజేపీ ఎమ్మెల్యే

కేఎస్‌డీఎల్ కుంభకోణంలో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన బీజేపీ ఎమ్మెల్యే మాడాళ్ విరూపాక్షప్ప మళ్లీ చిక్కుల్లో పడ్డారు. కర్ణాటక సోప్స్ అండ్ డిటెర్జెంట్స్ లిమిటెడ్ (కేఎస్‌డీఎల్) కుంభకోణంలో భారీగా ముడుపులు పొందారన్న అభియోగాలు ఎదుర్కొంటున్న ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని కర్ణాటక లోకాయుక్త సుప్రీంకోర్టులో మంగళవారం సవాల్ చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం లోకాయుక్త పిటీషన్‌పై విచారణకు అంగీకరించింది. హైకోర్టు ఆదేశాల మేరకు బీజేపీ ఎమ్మెల్యే ఇప్పటికే లోకాయుక్త ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంటల కొద్దీ ఆయనను లోకాయుక్త ప్రశ్నించినట్టు తెలుస్తోంది. లంచానికి సంబంధించి ప్రాథమిక ఆధారాలు దొరకడంతోనే ఈ వ్యవహారంలో మరింత ముందుకు వెళ్లాలని లోకాయుక్త భావిస్తున్నట్టు తెలుస్తోంది.

ఈ ఘటన పూర్వాపరాల్లోకి వెళితే.. బీజేపీ ఎమ్మెల్యే మాడాళ్ విరూపాక్షప్ప కుమారుడు ప్రశాంత్ రూ.40లక్షల లంచం తీసుకుంటుండగా ఈనెల 2న లోకాయుక్త పోలీసులు మెరుపుదాడులు నిర్వహించి పట్టుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నివాసాల్లోనూ లోకాయుక్త పోలీసులు సోదాలు జరపగా రూ.8.23 కోట్ల మేరకు నగదు లభించిన సంగతి విదితమే. మొత్తానికి ఈ వ్యవహారం బీజేపీ ఎమ్మెల్యేను మరింత చిక్కుల్లో పడేసే సంకేతాలు కనిపిస్తున్నాయి.

# కేజ్రీవాల్‌పై బీజేపీ పోరు!

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వ మద్యం పాలసీ కుంభకోణానికి వ్యతిరేకంగా ఢిల్లీ బీజేపీ తన నిరసనను మరింత ఉధృతం చేస్తుందని ఇంటింటికీ ప్రచారం నిర్వహించి, నగరంలోని మార్కెట్లు, మెట్రో స్టేషన్లలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని పార్టీ నేతలు బుధవారం తెలిపారు. మార్చి 16న పార్టీ ఈ ప్రచారాన్ని ప్రారంభిస్తుందని, మార్చి 26 వరకు కొనసాగుతుందని వారు తెలిపారు.లిక్కర్ పాలసీ కుంభకోణంలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ప్రత్యక్ష ప్రమేయం ఉందని ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత రాంవీర్ సింగ్ బిధూరి ఆరోపిస్తూ, కేజ్రీవాల్ తన పదవి నుంచి వైదొలగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. కేజ్రీవాల్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్‌మంతర్ వద్ద బీజేపీ నేతలు, కార్యకర్తలు అసెంబ్లీకి ఘెరావ్, ఆప్ మంత్రులు నిరసనలు తెలుపుతారని ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కుల్‌జీత్ చాహల్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

2021-22కి సంబంధించి ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించి ఆరోపించిన కుంభకోణంపై ఆప్ ప్రభుత్వంపై బీజేపీ తన దాడిని కొనసాగించింది. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఈ విధానాన్ని అమలు చేయడంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టి గేషన్‌కు సిఫారసు చేయడంతో గతేడాది ఆప్ ప్రభుత్వం ఈ విధానాన్ని ఉపసంహరించుకుంది. ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి సీబీఐ నమోదు చేసిన కేసులో నిందితుల్లో ఒకరైన కేజ్రీవాల్ మాజీ డిప్యూటీ మనీష్ సిసోడియాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత వారం అరెస్టు చేసింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## ప్రపంచం



నన్ను జైల్లో చంపితే మీ హక్కుల కోసం పోరాడండి. నేను జైలుకు వెళితే దేశ పౌరులు నిద్రపోతారని భావిస్తున్నారు. ఇది తప్పు ప్రజలు బతికే ఉన్నారని తెలియజేయాలి వీధుల్లోకి వచ్చి మీ హక్కుల కోసం పోరాడాలి.
-ఇమ్రాన్‌ఖాన్, పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు

# హెచ్ 1బి వీసా గ్రేస్ పీరియడ్ 180 రోజులు

### అధ్యక్ష సలహా ఉపసంఘం సిఫారసు

వాషింగ్టన్ - ఉద్యోగాలు కోల్పోయిన హెచ్ 1బి కార్మికులకు గ్రేస్ పీరియడ్‌ను 180 రోజులకు పొడిగించాలని అధ్యక్ష సలహా ఉపసంఘం ఫెడరల్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ప్రస్తుతం ఈ పీరియడ్ ప్రస్తుత 60 రోజులుగా ఉంది. ఈ పీరియడ్ పెంచడం వల్ల తద్వారా ఉద్యోగార్థులు కొత్త ఉద్యోగాన్ని కనుగొనే అవకాశాలున్నాయి. "ఉద్యోగాలు కోల్పోయిన హెచ్ 1బి కార్మికులకు గ్రేస్ పీరియడ్‌ను 60 రోజుల నుంచి 180 రోజులకు పొడిగించాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సీఐఎస్)ని ఇమ్మిగ్రేషన్ సబ్‌కమిటీ సిఫార్సు చేసింది" అని సభ్యుడు అజయ్ జైన్ భుటోరియా ఆసియా అమెరికన్లు, స్థానిక హవాయియన్లు, పసిఫిక్ ద్వీపవాసులపై అధ్యక్షుని సలహా సంఘం తెలిపింది.




ఈ సందర్భంగా ఉద్యోగాల నుంచి తొలగించిన హెచ్ 1బి కార్మికులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్లను భుటోరియా హైలైట్ చేశారు. ప్రస్తుత 60 రోజుల గ్రేస్ పీరియడ్ అనేక అడ్డంకులను కలిగి ఉంది. ఇందులో కఠినమైన సమయ వ్యవధిలో కొత్త ఉద్యోగాన్ని కనుగొనడం, హెచ్ 1బి స్థితిని బదిలీ చేయడానికి సంక్లిష్టమైన రాతపని, యుఎస్‌సీఐఎస్‌లో ప్రాసెసింగ్‌లో జాప్యాలు ఉన్నాయి. ఫలితంగా, చాలామంది హెచ్ 1బి కార్మికులు దేశం విడిచి వెళ్ళవలసి వస్తుంది. దీని ఫలితంగా యునైటెడ్ స్టేట్స్ కోసం నైపుణ్యం కలిగిన కార్మికులను కోల్పోవచ్చునని ఆయన సలహా కమిషన్ సభ్యులతో చెప్పారు. యునైటెడ్ స్టేట్స్ ఆర్థిక వృద్ధికి అవసరమైన అత్యంత నైపుణ్యం కలిగిన టెక్ ఉద్యోగులకు మద్దతు ఇవ్వాల్సిన అవసరాన్ని పేర్కొంటూ, గ్రేస్ పీరియడ్ పొడిగింపు కోసం భుటారియా గట్టిగా వాదిందారు. ఈ పొడిగింపు కొత్త ఉపాధి అవకాశాలను కనుగొనడం, వారి హెచ్ 1బి స్థితిని బదిలీ చేయడం వంటి సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియను నావిగేట్ చేయడానికి బాధిత ఉద్యోగులకు మరింత సమయాన్ని అందిస్తుంది. కమిషన్ సభ్యులు, అత్యంత నైపుణ్యం కలిగిన టెక్ ఉద్యోగులకు మద్దతు ఇవ్వడం, నిలుపుకోవలసిన ప్రాముఖ్యాన్ని గుర్తించి ఈ చర్యకు మద్దతు ఇచ్చారు.

## భారత్-చైనాకు మెక్‌మాన్ రేఖే హద్దు: అమెరికా



వాషింగ్టన్ - అరుణాచల్ ప్రదేశ్‌ను భారతదేశంలో అంతర్భాగంగా భావించే ద్వైపాక్షిక సెనేట్ తీర్మానం ప్రకారం, మెక్‌మాన్ రేఖను చైనా-అరుణాచల్ ప్రదేశ్ మధ్య అంతర్జాతీయ సరిహద్దుగా అమెరికా గుర్తించింది. స్వేచ్ఛ, బహిరంగ ఇండో-పసిఫిక్‌కు చైనా తీవ్ర భయాందోళనలను కలిగిస్తున్న తరుణంలో, ఈ ప్రాంతంలోని మా వ్యూహాత్మక భాగస్వాములతో ముఖ్యంగా భారతదేశంతో అమెరికా భుజంభుజం కలపడం చాలా కీలకమని సెనేటర్ హాగర్టీ అన్నారు. సెనేటర్ జెఫ్ మెర్క్లీతో కలిసి సెనేట్‌లో తీర్మానాన్ని హాగర్టీ ప్రవేశపెట్టారు. ఈ ద్వైపాక్షిక తీర్మానం అసలైన నియంత్రణ రేఖ వెంబడి యథాతథ స్థితిని మార్చేందుకు చైనా సైనిక దురాక్రమణను ఖండిస్తూ, అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో అంతర్భాగంగా నిస్సందేహంగా గుర్తించడానికి సెనేట్ మద్దతును తెలియజేస్తుందని, ఉచిత ఓపెన్ ఇండో-పసిఫిక్‌కు మద్దతుగా క్వాడ్ నిలుస్తుందని ఆయన అన్నారు.

## పదివేల మంది మెటా ఉద్యోగాల మెడపై కత్తి!

ఫేస్‌బుక్ పేరెంట్ మెటాలో మరో 10,000 మంది ఉద్యోగులు ఉద్యోగాలను కోల్పోనున్నారు. 2022 నవంబర్‌లో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ల మాతృ సంస్థ అయిన మెటా ప్లాట్‌ఫారమ్‌లు ఖర్చు తగ్గించే వ్యూహంలో భాగంగా 11,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. 11,000 మంది ఉద్యోగులను తొలగించిన నాలుగు నెలల తర్వాత, మెటా ప్లాట్‌ఫారమ్‌లు 10,000 మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయే అవకాశం ఉన్న రెండో తొలగింపులను ప్రకటించింది. తమ జట్టు పరిమాణాన్ని సుమారు 10,000 మంది తగ్గించాలని, మేము ఇంకా నియమించుకోని 5,000 అదనపు బహిరంగ ఉద్యోగ కేంద్రాలను మూసివేయాలని భావిస్తున్నామని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మార్క్ జుకర్‌బర్గ్ సిబ్బందికి ఒక సందేశంలో పేర్కొన్నట్లు రాయిటర్స్ పేర్కొంది.

## అమెరికా డ్రోన్, రష్యా ఫైటర్ జెట్ ఢీ

నల్ల సముద్రం మీదుగా అమెరికా డ్రోన్‌తో రష్యా ఫైటర్ జెట్ ఢీకొన్న ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కి జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ వివరణ ఇచ్చారు. మంగళవారం నల్ల సముద్రం మీదుగా రష్యా యుద్ధ విమానం అమెరికా డ్రోన్‌ను ఢీకొట్టింది. ఎసయు-27 ఫైటర్ జె వైమానిక దళం తమ మానవరహిత విమానాలను నేలకూల్చవలసి వచ్చింది, అంతర్జాతీయ గగనతలంలో సాధారణ కార్యకలాపాలను నిర్వహిస్తుండగా, దానిని అడ్డగించి ఢీకొట్టింది.

## ఐఎంఎఫ్ రుణం కోసం ప్రజలపై మరింత భారం: పాక్ పీఎం



ఇస్లామాబాద్ - ఐఎంఎఫ్ బలిపీఠం వద్ద రాజకీయంగా దెబ్బతినే పరిస్థితులున్నప్పటికీ ఐఎంఎఫ్ బలిపీఠం వద్ద పాకిస్థాన్‌ను ఉంచేందుకు ప్రధాని షెహబాజ్ సిద్ధపడుతున్నారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వచ్చే వారం చైనా పర్యటనలో చైనా అధ్యక్షుడు జితో భేటీ కానున్నారు. జిన్‌పింగ్‌తో బీజింగ్‌లో సమావేశమైనప్పుడు పరస్పర సహకారం, ఇచ్చిపుచ్చుకునే ధోరణిపై చర్చలు జరుపుతారు. అలాగే మాజీ ప్రధాని, పీటీఐ నేత ఇమ్రాన్‌ఖాన్‌తో సంబంధాలు పెట్టుకోవద్దని కూడా అభ్యర్థించనున్నారు. ఆగిపోయిన 1.1 బిలియన్ డాలర్ల రుణాన్ని పునరుద్ధరించడానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) షరతులను కాపాడుకోవడానికి పాకిస్థాన్ పెనుగులాడుతున్నందున ఇప్పటికే ద్రవ్యోల్బణంతో దెబ్బతిన్న ప్రజలపై 'మరింత భారం' మోపాల్సి వస్తోందని షెహబాజ్ షరీఫ్ మంగళవారం అన్నారు. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని, వాషింగ్టన్ ఆధారిత అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి చాలా అవసరమైన 1.1 బిలియన్ డాలర్ల నిధుల కోసం దేశం వేచి ఉందని ఆయన చెప్పారు. ఈ నిధులు 2019లో ఆమోదించిన ఐఎంఎఫ్ 6.5 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజీలో భాగం. విదేశీ రుణ బాధ్యతలపై పాకిస్థాన్ ఐఎంఎఫ్ డిఫాల్ట్ చేయకుండా ఉండాలంటే ఇది చాలా కీలకమని విశ్లేషకులు అంటున్నారు.

## తుపాకీ నియంత్రణ తక్షణావసరం: బైడెన్



కాలిఫోర్నియా - మాంటెరీ పార్క్ కాలిఫోర్నియా దుఃఖం ఇంకా ఉక్కిరిబిక్కిరి అవుతోందని, తుపాకీ సంస్కృతికి కలవరం, ఆగ్రహం వస్తోందని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. లాస్ ఏంజెల్స్ సబర్బన్ కమ్యూనిటీలో ఒక ముష్కరుడు డ్యాన్స్ హాల్‌పై దాడిచేసి జనవరిలో 11 మందిని చంపాడు. తుపాకీ హింసను అరికట్టడానికి అతను తాజా సమాఖ్య చర్యలను ప్రకటించాడు. అయితే మరింత ఎక్కువగా ఉండాలని భావోద్వేగంగా బైడెన్ ప్రకటించారు. "ఏదో ఒకటి చేయి. ఏదైనా పెద్ద పని చేయండి" అని అభ్యర్థించారు. 'దాడిచేసే ఆయుధాలు, అధిక సామర్థ్యం గల మ్యాగజైన్లను నిషేధించాలని నిశ్చయించుకున్నానని అనగానే ప్రేక్షకుల నుంచి పెద్ద స్పందన లభించింది. తుపాకీ సంస్కృతి వల్ల కలుగుతున్న అనర్థాలను గుర్తించి ఎంతో విచారిస్తున్నామని బైడెన్ చెప్పారు. తుపాకులను కొనుగోలు చేయడానికి నేపథ్య తనిఖీలను కఠినతరం చేయడం, మరింత సురక్షితమైన తుపాకుల నిల్వను ప్రోత్సహించడం, గత వేసవిలో రూపొందించిన ద్వైపాక్షిక తుపాకీ నియంత్రణ చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు మరిన్నింటిని పొందేలా చూసే లక్ష్యంతో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేసినట్లు ఆయన చెప్పారు. న్యూయార్క్‌లోని బఫెలో, కిరాణా దుకాణం వద్ద 10 మంది దుకాణదారులు, టెక్సాస్‌లోని ఉవాల్డే ప్రాథమిక పాఠశాలలో 19 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయుల హత్యల తర్వాత ఆమోదించిన చట్టాన్ని దాటి వెళ్ళడానికి బైడెన్‌కు పరిమిత అధికారం మాత్రమే ఉంది.

## పోలీసులతో ఇమ్రాన్ అనుచరుల హెూరాహెూరీ

లాహెూర్‌లోని జమాన్ పార్క్ ప్రాంతంలో టియర్ గ్యాస్ షెల్స్, కాల్చిన టైర్లు, రోడ్లపై చెల్లాచెదారం, ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు 11 గంటలకు పైగా పోలీసు సిబ్బందితో హెూరాహెూరీగా పోరాటాలు చేయడంతో యుద్ధభూమిగా మారింది. పోలీసులకు పదుల సంఖ్యలో గాయాలయ్యాయి. పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలు, పోలీసులు లాహెూర్‌లోని జమాన్ పార్క్ ప్రాంతంలో మంగళవారం ఘర్షణకు దిగారు. ఇస్లామాబాద్ పోలీసుల బృందం, సాయుధ వాహనాలతో పాటు లాహెూర్‌లోని ఇమ్రాన్ ఇంటికి చేరుకుని, నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన తర్వాత ఆయన్ని అరెస్టు చేసింది.

# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

బ్యాగ్స్ వాడకం కూడా మీ లైఫ్‌స్టైల్‌కి ప్రతిరూపం. ఉదాహరణకు మీరు జర్నీ చేసేటప్పుడు మీరు డిజైనర్ బ్యాగ్ వాడితే ఎలా ఉంటుంది. బాగోదు. అందుకే ఎప్పుడు ఏ పర్స్, ఏ బ్యాగ్ వాడాలో తెలుసుకోండి.



న్యూ ట్రెండ్

## మార్కెట్‌లో టిక్ టిక్ సొగసులు



సమయాన్ని సరిగా సద్వినియోగం చేసుకోవాలంటే ఓ వాచ్ తప్పనిసరి. అది చేతికే ఉండాలా, మెడలో ఉండకూడదా? చెవి దుద్దుగా అమరిపోకూడదా? వేలి ఉంగరంలో ఇమిడిపోకూడదా? అందుకే అమ్మాయిల చెవికి కమ్మగా, నాజూకైన వేలికి ముద్దులొలికే అంగుళీకంలా, సింగారాల మెడలో బంగారు లాకెట్‌లా అందమైన వాచీలు దర్శనమిస్తున్నాయి. ఈ టిక్ టిక్ సొగసులు.. కనికట్టు చేసి మరీ ఎదుటివాళ్లు కాలాన్ని మరిచిపోయేలా చేస్తున్నాయి. రాళ్లూ పూసలతో పార్టీలుక్ తెచ్చే వాచీలూ ఉన్నాయి. మనం కొనుక్కునేందుకే కాదు, బహుమతిగా ఇచ్చేందుకూ బాగుంటాయి.

## నడుము బ్యాగు.. నచ్చినట్టు!



ట్రెండీగా కనిపించాలి.. సౌకర్యవంతంగానూ ఉండాలి.. ఉపయోగంలోనూ తగ్గేదేలే అనిపించాలి.. పర్సుల విషయంలో ఈ లక్షణాలన్నీ ఉండాలంటే బెల్ట్ బ్యాగుల గురించి చెప్పుకోక తప్పదు. ఫ్యాషన్ యాక్సెసరీల కోవలో ఇప్పుడు నడుము బ్యాగులకు క్రేజ్ పెరుగుతున్నది. ప్రయాణంలో అయినా, వాకింగ్‌కు వెళ్లినా చేతిలో కనీసం ఒక పర్సు, అందులో సెల్‌ఫోన్ తప్పకుండా ఉండాల్సిందే. అలాంటప్పుడు చేత్తో పట్టుకునే అవసరం లేకుండా ఇవి ఉపయోగపడతాయి. సాధారణ లెదర్ రంగులతో పాటు గులాబి, ఆకుపచ్చ, ఎరుపు.. ఇలా విభిన్న వర్ణాల్లో దొరుకుతున్నాయి. మ్యాచింగ్‌గా ధరించేందుకూ బాగుంటాయి. కావాలనుకుంటే మామూలు బ్యాగులా చేతిలోనూ పట్టుకోవచ్చు. ఇప్పటి యువతకు నచ్చాలంటే ఇన్ని ఫీచర్స్ ఉండాల్సిందే మరి. ఏమంటారు?!

# చదువు

కేంద్రంలోని వివిధ శాఖలు, విభాగాల్లో పలు పోస్టుల నియామకానికి ఎస్ఎస్‌సీ ప్రకటన వెలువరించింది. ఆన్‌లైన్ దరఖాస్తులు: మార్చి 27 వరకు స్వీకరిస్తారు.

## సమయం విలువ తెలుసుకుంటే విజయం మీదే

ఏడాది పొడవునా ఎంత శ్రద్ధగా చదివినా పరీక్షల సమయానికి ఎంతోకొంత ఆందోళన సహజం. 'చదివినవన్నీ పరీక్షలో వస్తాయో రావో.. సమయంలోగా అన్నీ రాయగలుగుతామో లేదో... అసలు చదివినవన్నీ గుర్తుంటాయో లేదో- ఇలా రకరకాల సందేహాలు వస్తుంటాయి. ఇవన్నీ ఒత్తిడికి కారణమవుతూ పరీక్షల్లో సరైన మార్కులు రాకుండా చేస్తాయి. దీనికి ఆస్కారం ఇవ్వకుండా ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలంటే కొన్ని కిటుకులు పాటించాలి.సమయం విలువ తెలుసుకున్నారంటే... సగం విజయం సాధించినట్టే. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచీ ఎలా ఉన్నా.. పరీక్షల ముందు అందుబాటులో ఉన్న ఈ కొద్ది సమయం ఎంతో విలువైంది. కాబట్టి ప్రతి నిమిషాన్నీ సద్వినియోగం చేసుకోవడానికే ప్రయత్నించాలి. ఏడాది మొదట్లో చదివిన పాఠ్యాంశాలు ఇప్పుడు పూర్తిగా గుర్తుండకపోవచ్చు. కాబట్టి వాటిని ఒకసారి పునశ్చరణ చేసుకోవడం వల్ల పరీక్షలు బాగా రాయగలుగుతారు. ఇంతకుముందు సరిగా చదవలేదనుకోండి. అదే విషయాన్ని పదేపదే తలుచుకుంటూ ఉంటే ఒత్తిడి పెరుగుతుంది. దాంతో ప్రస్తుత సమయమూ వృథా అవుతుంది. కాబట్టి నిర్ణీత సమయంలోగా కొన్ని పాఠ్యాంశాలను పూర్తిచేయాలనే నియమం పెట్టుకుని చదవాలి. అందుబాటులో ఉన్న ఈ తక్కువ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



సమాచారం

## పీజీ బయోటెక్నాలజీ విభాగాల్లో ప్రవేశాలకు ఎలిజిబిలిటీ టెస్ట్

పీజీ బయోటెక్నాలజీ విభాగాల్లో ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ – బయోటెక్నాలజీ (జీఏటీ-బీ), జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్‌ల కోసం నిర్వహించే బయోటెక్నాలజీ ఎలిజిబిలిటీ టెస్ట్ (బీఈటీ)- 2023 ప్రకటన వెలువడింది. అర్హత: సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులు
కోర్సులు: సంబంధిత విభాగాలు
వయసు: జనరల్ అభ్యర్థులకు 28 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 33 ఏళు
.. దివ్యాంగులు, మహిళలు 31 ఏళ్లు మించకూడదు.
ఆన్‌లైన్ దరఖాస్తు, రుసుము చెల్లింపు గడువు: 31-03-2023.
పరీక్ష తేదీ: 23-04-2023.
వెబ్‌సైట్: https://dbt.nta.ac.in/
బీఈటీ కోర్సులు: ఈ పరీక్షలో ప్రతిభ ఆధారంగా పీహెచ్‌డీ ప్రోగ్రాంలో ప్రవేశాలు పొందవచ్చు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం



'ఆస్కార్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా అనిపించింది. స్టేజ్‌పై కీరవాణి, చంద్రబోస్ నిల్చొని అవార్డును తీసుకున్న ఆ క్షణాలను ఎప్పటికీ మరిచిపోను. అదీ నా బెస్ట్ మూమెంట్.

- ఎన్టీఆర్





2

ఆస్కార్ వేడుక అనంతరం రాజమౌళి ఓ ప్రశ్నకి బదులిస్తూ... 'పురస్కారం ఉత్సాహాన్ని నింపింది. సీక్వెల్‌కి స్క్రిప్ట్ పనుల్ని స్పీడ్ పెంచేందుకు హెల్ప్ అవుతుంది' అన్నారు.

### దీపికా పదుకొణె టాటూ అర్థమేంటో తెలుసా?

ఇటీవల జరిగిన ఆస్కార్ వేడుకల్లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె సందడి చేసింది. వేదికపై ఎంతో హుందాగా వ్యవహరించి అందరి ప్రశంసలు పొందింది. అయితే ఆస్కార్‌లో దీపిక ధరించిన డ్రెస్‌తో పాటు ఆమె మెడపై ఉన్న టాటూ కూడా అందరి దృష్టిని ఆకర్షించింది. నలుపు రంగు గౌనులో.. మెడలో నెక్‌పీస్‌తో అందరినీ ఆకట్టుకున్న దీపిక.. తన మెడపై '82°E' అని ఉన్న టాటూ కనిపించేలా ఫొటోలను షేర్ చేసింది. అప్పటి నుంచి ఆ టాటూకు అర్థం ఏంటని నెటిజన్లు ఇంటర్నెట్‌లో తెగ వెతికేస్తున్నారు. '82 డిగ్రీస్ ఈస్ట్' అని దీని అర్థం. ఇది ఆమె కొత్తగా మొదలుపెట్టిన స్కిన్ కేర్ బ్రాండ్ పేరు. ఈ పేరుతో గత కొన్ని నెలలుగా చర్మ సంరక్షణ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయి. దీపిక తన సొంత బ్రాండ్ పేరును టాటూగా వేయించుకుంది. ఇది చూసిన ఫ్యాన్స్ 'కమిట్‌మెంట్ అంటే దీపికదే' అంటూ కామెంట్స్ పెడుతున్నారు.



### రోజుకు రెండు కోట్లు.. హాట్‌టాపిక్‌గా పవన్ కళ్యాణ్ రెమ్యునరేషన్

పవన్ తన రెమ్యునరేషన్‌పై జనసేన వార్షికోత్సవ సభలో చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. డబ్బులకు ఆశపడే వ్యక్తిని కాదని, తనకు డబ్బులు అవసరం లేదని, అవసరం అయితే డబ్బులు ఇస్తానని పవన్ ఆ సభలో వెల్లడించాడు. ఇప్పుడు చేస్తున్న సినిమాకు 22 రోజులు కాల్షీట్లు ఇచ్చాను. ఆ సినిమాకు నేను తీసుకునే డబ్బు రోజుకు రెండు కోట్లు. ఇరవై రోజులు పని చేస్తే దాదాపు 45 కోట్లు తీసుకుంటాను. ప్రతి సినిమాకు అంత డబ్బు ఇస్తారని నేను చెప్పను. కానీ, నా యావరేజ్ స్థాయి అది. అది మీరు ఇచ్చిన స్థాయి. మీరు గుండెల్లో పెట్టుకున్న స్థాయి. నాకు డబ్బులు అవసరం ఏముంది? నేను సంపాదించుకోలేని డబ్బులా? అని పవన్ జనసేన సభలో చెప్పుకొచ్చాడు.

## క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా తొలి వన్డే మ్యాచ్ మార్చి 17వ తేదీ నుంచి జరగనుంది.



### ఐపీఎల్‌కోసం కేన్, సౌథీకి అనుమతి

కేన్ విలియమ్సన్‌తోపాటు నలుగురు ఆటగాళ్లకు ఐపీఎల్ ఆడేందుకు క్రికెట్ న్యూజిలాండ్ అనుమతించింది. శ్రీలంకతో పరిమిత ఓవర్ల సిరీస్‌నుంచి వారికి మినహాయింపునిస్తూ నిర్ణయం తీసుకుంది. కేన్ విలియమ్సన్ (గుజరాత్ టైటాన్స్), టిమ్ సౌథీ (కోల్‌కతా నైట్‌రైడర్స్), డెవాన్ కాన్వే(చెన్నై సూపర్‌కింగ్స్), మిచెల్ శాంట్నర్ (చెన్నై సూపర్ కింగ్స్) ఐపీఎల్‌లో ఆయా జట్లకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కాగా మరో ముగ్గురు ఆటగాళ్లు ఫిన్ అలెన్, లోకీ ఫెర్గూసన్, గ్లెన్ ఫిలిప్స్‌కు తొలి వన్డే అనంతరం ఐపీఎల్‌లో పాల్గొనేందుకు అనుమతి లభించింది. న్యూజిలాండ్-శ్రీలంక మధ్య ఈనెల 25న తొలి వన్డే జరుగనుంది.

**ఉమెన్ ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు**

ఢిల్లీ x గుజరాత్

(సా.7.30 నుంచి)

# ఇన్ని సమస్యలతో డబ్ల్యూటీసీలో గెలవగలమా?



ఆస్ట్రేలియాతో సిరీస్ జరిగింది సొంతగడ్డపై. పిచ్‌లన్నీ స్పిన్‌కే పూర్తి అనుకూలం. ఇక్కడ పేసర్ల ప్రభావం అతి స్వల్పం. జట్టులో పేసర్లు ఎవరున్నారన్న పట్టింపు కూడా ఎవరికీ లేకపోయింది. ఉన్న వాళ్లలో షమి ఒక్కడే కాస్త ప్రభావం చూపాడు. సిరాజ్ మరీ సాధారణంగా కనిపించాడు. ఉమేశ్ కూడా తన ఉనికిని చాటుకోలేకపోయాడు. వీళ్లు కాక జట్టులో జైదేవ్ ఉనద్కత్ కూడా ఉన్నాడు. అయితే ఈ బృందం స్వింగ్ అనుకూల లార్డ్స్ పిచ్‌పై ఏమాత్రం ప్రభావం చూపుతుందన్న సందేహాలు కలుగుతున్నాయి. కొన్నేళ్లుగా భారత పేస్ విభాగాన్ని ముందుండి నడిపిస్తున్న బుమ్రా ఇప్పుడు జట్టుకు దూరమయ్యాడు. అతనుండగానే గత డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత్ సత్తా చాటలేకపోయింది. కానీ ఇప్పుడు అతను కూడా లేక మరింత బలహీనంగా కనిపిస్తున్న పేస్ విభాగం కంగారూ బ్యాటర్లను ఏమేర నిలువరిస్తుందో చూడాలి. ఆసీస్ బ్యాట్స్‌మెన్ భారత్‌లో ఆడినట్లయితే ఆడరన్నది స్పష్టం. కచ్చితంగా వారి నుంచి భారత బౌలర్లకు ముప్పు పొంచి ఉంటుంది. సొంతగడ్డపై వారిని ఆటాడించిన స్పిన్నర్లు అశ్విన్, జడేజా అక్కడ పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. ఇక స్పిన్ పిచ్‌ల మీదే సత్తా చాటలేకపోయిన అక్షర్ నుంచి ఆశించడానికేమీ లేదు. బ్యాటింగ్ పరంగా భారత్‌కు మిడిలార్డర్ సమస్యలు ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ ఫామ్ కోల్పోయాడు. అతను ఫిట్‌నెస్ సమస్యలతో బాధ పడుతున్నాడు. అగ్రశ్రేణి వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ప్రమాదం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. కేఎస్ భరత్ అంచనాలను అందుకోలేకపోతున్నాడు. పంత్ లేక మిడిలార్డర్ బాగా బలహీన పడింది. భరత్ బ్యాటింగ్‌లో తన స్థానాన్ని భర్తీ చేయలేకపోతున్నాడు. స్వదేశంలో బ్యాటుతో సత్తా చాటిన జడేజా, అశ్విన్, అక్షర్ ఇంగ్లాండ్‌లో ఇలాగే ఆడగలరా అన్నది అనుమానమే.

# ఉత్సాహంగా, ఉల్లాసంగా ఇంటింటికి తెలుగుదేశం



నిజామాబాద్‌లో నియోజకవర్గంలో

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో రజకులకు టికెట్లు కేటాయిస్తామని ప్రకటించినందుకు టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను ఎన్టీఆర్ భవన్లో కలిసి సత్కరించిన అఖిల భారత రజక సంఘం అధ్యక్షుడు, ఇతర నాయకులు, ప్రతినిధులు. కార్యక్రమంలో టీడీపీ తెలంగాణ ఇంచార్జ్, మాజీ ఎంపీ కంభంపాటి రాం మోహన్ రావు, రాష్ట్ర సీనియర్ నాయకులు అట్లూరి సుబ్బారావు, టీటీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, చేవెళ్ల పార్లమెంట్ అబ్జర్వర్ సుబాష్ యాదవ్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ ఇల్లందు నియేజకవర్గంలో



నర్సాపూర్ నియోజకవర్గంలో



పరకాల నియోజకవర్గంలో



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో



మల్కాజిగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో



మహబూబాబాద్ నర్సంపేట నియోజకవర్గంలో



ఖైరతాబాద్ నియోజకవర్గంలో



హుజూర్ నగర్‌లో



మెదక్ పార్లమెంటు దుబ్బాక నియోజకవర్గంలో



ఎల్బీనగర్ నియోజకవర్గంలో



దేవరకద్ర నియోజకవర్గంలో



మెదక్ లో



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో



కొడంగల్ నియోజకవర్గంలో



పెద్దపల్లి పార్లమెంట్ పరిధి లో



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో



కూకట్ పల్లి బాలాజీ నగర్ డివిజన్‌లో